www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -116 శుక్రవారం 25 జూలై 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# తెలంగాణ కులగణన ఒక మైల్ స్టోన్

## తెలంగాణ కులగణనపై సిఎం రేవంత్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్

- రాహుల్ హామీ మేరకు పకడ్బందీ సర్వే
- రాహుల్ డిమాండ్‌తో దిగొచ్చిన కేంద్రం
- జనగణనతో పాటు కులగణనకు సర్కార్ నిర్ణయం
- బిసికోటా ఆమోదించేలా కేంద్రంపై పోరాటం
- మీరు పార్లమెంట్‌లో ..జంతర్‌మంతర్ వద్దమా పోరాటం
- మోడీ ఒరిజినలో బీసి కాదు...
- కన్వర్టెడ్ అంటూ రేవంత్ సంచలన వ్యాఖ్యలు





న్యూఢిలీ **జులై 24,ప్రజావినికిడి:** స్వాతంత్య్రం వచ్చిన తర్వాత దేశంలో ఇప్పటివరకు కులగణన జరగలేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాహుల్ లక్ష్యం మేరకు తెలంగాణలో సమగ్ర కులగణనను చేపట్టామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రకటించారని గుర్తుచేశారు. రాహుల్ ఒత్తిడితోనేకేంద్రం దిగివచ్చిన జనగణనతో పాటు, కులగణనకు అంగీకరించిందని అన్నారు. రాహుల్ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వే చేసిందని చెప్పారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వేపై దిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ ఎంపీలు, నేతలకు సీఎం రేవంత్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ తదితరులు పాల్గొన్నారు. మిగతాది 2లో...



## భారత్-బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

2లో.

ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రుల సంతకాలు

బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కిస్తుందన్న మోడీ

## భారత టెక్కీలను దూరం పెట్టండి

అమెరికన్లకు ఉద్యోగాలపై ఫోకస్ పెట్టాలి

గూటుల్, మైక్రోసాఫ్ట్‌లకు ట్రంప్ సూచన



వాషింగ్టన్, **జులై 24,ప్రజావినికిడి:** గూగుల్, మైక్రోసాఫ్ట్ లాంటి మేటి టెకీ కంపెనీలకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. విదేశీ ఉద్యోగులను తీసుకోవడం ఆపేయాలన్నారు. ముఖ్యంగా ఇండియా లాంటి దేశం నుంచి టెకీలను రిక్రూట్ చేసుకోవద్దు అన్నారు. వాషింగ్టన్‌లో జరిగిన ఏఐ సదస్సులో ఆయన మాట్లాడారు. అమెరికా కంపెనీలు స్వదేశంలో ఉద్యోగాలు క్రియేట్ చేయడంపై ఫోకస్ పెట్టాలన్నారు. చైనాలో ఫాక్టరీలు నిర్మించడం కానీ, భారతీయ టెకీ ఉద్యోగులను రిక్రూట్ చేయడం లాంటివి వద్దన్నారు. మిగతాది 2లో...

## రాష్ట్రాన్ని వీడని ముసురు



- నిండుకుండల్లా రిజర్వాయర్లు
- మునిగిన లోతట్టు ప్రాంతాలు
- జలమయమైన రహదారులు
- శ్రీశైలం వద్ద రెండు గేట్లు ఎత్తి దిగువకు నీరు
- భద్రాచలంలో పెరుగుతున్న నీటిమట్టం
- పొంచిఉన్న మున్నేరు ముంపు ముప్పు
- హైదరాబాద్‌లో భారీగా ట్రాఫిక్ జామ్

**జులై 24,ప్రజావినికిడి:** మూడ్రోజులుగా కురుస్తున్న వర్షాలతో రాష్ట్రవ్యాప్తంగా పట్టణాలు, గ్రామాలన్నీ అతలాకుతలం అయ్యాయి. రోడ్లన్నీ చిత్తడిగా మారాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమ య్యాయి. మురికి కాలువలు, డ్రయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. వరదనీరు భారీగా ప్రాజెక్టుల్లోకి వచ్చి చేరుతోంది. భద్రాచలం వద్ద గోదావరిలో వరద ఉధృతి క్రమంగా పెరుగుతోంది

మిగతాది 2లో...

## మీ ఆశీర్వాదాలతో..

మరింత ఉత్సాహంగా ప్రజా సేవలో పాల్గొంటా : కేటీఆర్

తెలంగాణ భవన్‌లో ఘనంగా జన్మదిన వేడుకలు

హైదరాబాద్ **జులై 24,ప్రజావినికిడి:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలతో ఆ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలపడానికి రాష్ట్రం నలుమూలల నుంచి ఆయన అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పడానికి సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతి ఒక్కరికీ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. భారీ ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అభిమానుల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనని చెప్పారు. తనను అభిమానించే వారి ప్రేమ ఆశీర్వాదాలతో మరింత ఉత్సాహంగా ప్రజాసేవలో పాల్గొంటానని ఆయన తెలిపారు. మిగతాది 2లో...





## 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ


- దేశ జీడీపీలో 5 శాతానికి పైగా తెలంగాణ వాటా
- ఇదే లక్ష్యంతో ముందుకు వెళుతున్నప్రభుత్వం
- ఈ లక్ష్యసాధనలో పెట్టుబడులు పెట్టండి
- ఇన్వెస్టోపియా గ్లోబల్ సమ్మిట్‌లో మంత్రి శ్రీధర్ బాబు

2లో.

## జర్నలిస్టులను విస్మరించను

- వచ్చే సోమ, మంగళ వారాల్లో నూతన అక్రిడేషన్ జారీ విధివిధానాలపై చర్చిద్దాం
- ఇండ్ల స్థలాల జారీ ప్రక్రియ కోర్టు పరిధిలోని అంశం
- -ఎలా చేస్తే జర్నలిస్టులకు మేలు చేకూరుతుందో... న్యాయ నిపుణుల సలహా తీసుకుంటున్నాం
- టీయూడబ్ల్యూజే (ఐజేయూ) 4వ జిల్లా మహాసభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

2లో.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# భారత్-బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

## బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కిస్తుందన్న మోడీ

లండన్ **జులై 24,ప్రజావినికిడి:** భారత్-బ్రిటన్ మధ్య చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఒప్పందంపై ఇరు దేశాలు సంతకాలు చేశాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ సమక్షంలో ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రులు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. దీని ద్వారా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడంతోపాటు- ఇరు దేశాల మధ్య ఏటా 34 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుందని అంచనా. ఒప్పందం అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. భారత్-బ్రిటన్ భాగస్వామ్యంలో విజన్-2035 లక్ష్యంగా సాగుతున్నాం. ఏఐ, సైబర్ సెక్యూరిటీ- వంటి అంశాల్లో కలిసి సాగుతాం. బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కనుంది. ఆరు బ్రిటన్ యూనివర్సిటీ-లు భారత్‌లో క్యాంపస్‌లు ఏర్పాటు- చేస్తున్నాయి. పహల్గాం ఘటనను ఖండించిన బ్రిటన్ ప్రధానికి ధన్యవాదాలు. ఉగ్రవాదం విషయంలో ద్వంద్వ ప్రమాణాలకు అవకాశమే లేదు.ప్రజాస్వామ్య స్వేచ్ఛను దుర్వినియోగం చేసేవారి పట్ల కఠినంగా ఉంటాం. పలు దేశాల మధ్య తలెత్తుతున్న ఉద్రిక్తతల పట్ల ఆందోళన చెందుతున్నాం. ప్రపంచదేశాల మధ్య శాంతి నెలకొల్పే విషయంలో భారత్-బ్రిటన్‌లు కలిసి ముందుకు సాగుతాయి. ఇది విస్తరణవాదానికి కాలం కాదు.. ఇది శాంతికి సమయం. అహ్మదాబాద్ విమాన దుర్ఘటన మృతుల్లో బ్రిటన్‌లోని ఎన్నారైలు ఉన్నారు. మృతులకు మరోసారి సంతాపం తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఎన్నారైలు భారత సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడుతున్నారు. క్రికెట్ అంటే ఓ ఆట కాదు... అదో పాషన్. క్రికెట్ తరహాలో భారత్-బ్రిటన్ దీర్ఘకాల భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నాం. బ్రిటన్ ప్రధాని ఆతిథ్యానికి ధన్యవాదాలు. స్టార్మర్ భారత్‌కు రావాలని ఆహ్వానిస్తున్నా అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.ఇదిలావుంటే బ్రిటన్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ ఎఫ్‌టీ-ఏపై సంతకాల అనంతరం ఇరుదేశాల నేతల ఉమ్మడి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ ఆసక్తికర పరిణామం చోటు-చేసుకుంది. ￼?

# భారత టెక్కీలను దూరం పెట్టండి

(మొదటి పేజి తరువాయి)

టెకీ కంపెనీలు ప్రదర్శిస్తున్న గ్లోబల్ మైండ్‌సెట్‌ను ఆయన విమర్శించారు. ఇలాంటి విధానం వల్ల అనేక మంది అమెరికన్లు ఇబ్బంది పడుతున్నట్లు- చెప్పారు. అమెరికా స్వేచ్ఛను వాడుకుని కొన్ని టాప్ కంపెనీలు అధిక లాభాలు గడించినట్లు- తెలిపారు. ఆ కంపెనీలు విదేశాల్లో ఎక్కువగా పెట్టు-బడి పెట్టాయన్నారు. ట్రంప్ అధ్యక్ష హయంలో ఇక రోజులు ఉండవని ఆయన అన్నారు. అమెరికాలో ఉదారమైన ప్రయోజనాలను పొందుతూ చైనాలో కర్మాగారాలను నిర్మిస్తున్నాయని అమెరికా దిగ్గజ కంపెనీలపై ట్రంప్ మండిపడ్డారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ సహా కొన్ని కంపెనీలు అక్కడ భారత్ నుంచి ఉద్యోగులను నియమించుకుంటున్నాయని ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చైనాలో తమ పరిశ్రమలను నిర్మించడం, అక్కడ భారత్ కు చెందిన కార్మికులను నియమించుకోవడం ద్వారా సదరు అమెరికా కంపెనీలు అమెరికన్ల విశ్వాసాన్ని కోల్పోయాయని అన్నారు. తన హయాంలో ఇక ఆ రోజులు ముగిసిపోయినట్టేనని చెప్పిన ట్రంప్.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రేసులో గెలవడానికి దేశభక్తి కావాలన్నారు. ఏఐ రంగంలో అమెరికాను మొదటి స్థానంలో ఉంచాలని టెక్ కంపెనీలను ట్రంప్ కోరారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రేసులో విజయం సాధించడానికి సిలికాన్ వ్యాలీ లోపల, వెలుపల కొత్త దేశభక్తి, జాతీయ విధేయత అవసరమని ట్రంప్ సూచించారు. అమెరికా టెక్ పరిశ్రమ చాలా కాలం వరకు రాడికల్ గ్లోబలిజాన్ని అనుసరించిందని.. ఇది మిలియన్ల మంది అమెరికన్లకు అపనమ్మకాన్ని కలిగించిందన్నారు. ఈ సందర్భంగా వైట్ హౌస్ యాక్షన్ ఎ÷-లాన్ సహా కృత్రిమ మేధకు సంబంధించిన మూడు కార్యనిర్వాహక ఉత్తర్వులపై ట్రంప్ సంతకం చేశారు. ఈ సందర్భంగా డోనాల్డ్ ట్రంప్ అమెరికా కొత్త ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బ్లూప్రింట్ ను విడుదల చేశారు. కీలక సాంకేతిక పరిజ్ఞానంలో చైనాపై అమెరికా ఆధిపత్యాన్ని కొనసాగించే ప్రయత్నంలో పర్యావరణ నిబంధనలను సడలించడం, మిత్రదేశాలకు కృత్రిమ మేధ ఎగుమతులను విస్తరించడం లక్ష్యంగా ఈ కొత్త కృత్రిమ మేధ బ్లూప్రింట్ ను ట్రంప్ విడుదల చేశారు. 21వ శతాబ్దాన్ని.. ఏఐ నిర్వచించే పోరాటంగా అభివర్ణించిన ట్రంప్.. చైనాతో సాంకేతిక ఆయుధ పోటీని వివరిస్తూ ఈ ప్రణాళికను విడుదల చేశారు.

# మీ ఆశీర్వాదాలతో..మరింత ఉత్సాహంగా ప్రజా సేవలో పాల్గొంటా : కేటీఆర్

**కేటీఆర్‌ను దీవించిన కేసీఆర్**



కేటీఆర్ తన పుట్టిన రోజు సందర్భంగా తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత, కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు. భార్య శైలిమ ,పుత్రుడు హిమాన్షుతో కలిసి ఆయన ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు వెళ్లారు. తన తల్లిదండ్రులను కలిసిన ఆయన వారికి పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా తన కుమారుడిని ఆలింగనం చేసుకున్న కేసీఆర్ ఆయన్ను దీవించారు.మీరు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి%ా% కేటీఆర్‌కు సీఎం రేవంత్ పుట్టిన రోజు శుభాకాంక్షలు

'మీరు సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి%ా%' అని పేర్కొంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఎక్స్ వేదికగా కేటీఆర్ బర్త్‌డే విషెష్ తెలిపారు. నిత్యం ప్రజా సేవలో నిమగమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. **కవిత శుభాకాంక్షలు**

%తన అన్న కేటీఆర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 'అన్నయ్య కేటీఆర్‌కు%ా% పుట్టిన రోజు శుభాకాంక్షలు' అని పేర్కొంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.

# రాష్ట్రాన్ని వీడని ముసురు

గురువారం సాయంత్రానికి ఇక్కడి నీటిమట్టం 22 అడుగులకు చేరింది. గత వారం భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం 43 అడుగులకు చేరుకోగా, మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. అప్పటి నుంచి క్రమంగా మళ్లీ తగ్గిన గోదావరి ఇప్పుడు మళ్లీ పరవళ్ళు తొక్కుతోంది. స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు భద్రాద్రి రామాలయం వద్ద ఉన్న ప్రధాన స్లూఈజ్‌ను పరిశీలించారు. అధికారులు లోతట్టు ప్రాంతాల్లో పర్యటిస్తూ ముంపు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. జాలర్లు చేపల వేటకు వెళ్లొద్దని, యాత్రీకులు స్నానాల ఘాట్ వద్దకు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మరోవైపు తాలిపేరు ప్రాజెక్టు కూడా నిండుకుండలా మారింది. దీనితో ఇక్కడి నుంచి నీళ్లను దిగువకు విడుదల చేస్తున్నారు. పాల్వంచలోని కిన్నెరసాని ప్రాజెక్టులోకి వరద వచ్చి చేరడంతో, భద్రాచలం వద్ద మరో రెండ్రోజులపాటు గోదావరిలో నీటిమట్టం పెరిగే అవకాశం ఉన్నదని నీటి పారుదల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.ఎగువ రాష్ట్రాలతో పాటు తెలంగాణలోనూ భారీగా కురుస్తున్న వర్షాలతో రిజర్వాయర్లు నిండుకుండల్లా మారాయి. వాటిలో జలకళ ఉట్టిపడుతోంది. నాగార్జున సాగర్ జలాశయానికి శ్రీశైలం నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. ఇదిలాగే కొనసాగితే మరో మూడ్రోజుల్లో నాగార్జునసాగర్ పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరుతుంది. ఈ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, గురువారం రాత్రికి 577 అడుగులకు చేరింది. శ్రీశైలం నుంచి సాగర్‌కు 1,21,400 క్యూసెక్కుల నీరు వస్తుండగా, సాగర్ కుడికాలువ ద్వారా 511 క్యూసెక్కులు, ఎడుమ కాలువ విద్యుదుత్పత్తి కేంద్రం ద్వారా 3,972 క్యూసెక్కులు, ఎస్ఎల్బీసీ ద్వారా 1,800 క్యూసెక్కులు మొత్తంగా 6,283 క్యూసెక్కుల నీటిని కిందకు విడుదల చేశారు. శ్రీశైలం జలాశయానికి ఎగువ నుంచి 1,01,785 క్యూసెక్కుల మీరు వస్తుండగా శ్రీశైలం డ్యామ్ రెండు గేట్లను 10 అడుగుల మేరకు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. అలాగే, జూరాలకు ఎగువ ప్రాంతం నుంచి వరద తగ్గడంతో గేట్లను మూసివేశారు. జూరాల సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా 8.9 టీఎంసీల నీరు ఉంది. ఇన్‌ఫ్లో 57 వేల క్యూసెక్కులు వస్తుండగా విద్యుత్ కోసం 38,803 క్యూసెక్కులు కిందికి వదులుతున్నారు. నెట్టెంపాడుకు 750, బీమాకు 650, కోయిల్‌సాగర్‌కు 315, కుడి కాలువకు 820, ఎడమ కాలువకు 550 క్యూసెక్కులు మొత్తం 42,134 క్యూసెక్కుల నీటిని కిందికి వదులుతున్నారు.

# ఏ నిమిషం కూడా మిమ్మల్ని మర్చిపోను... విస్మరించను



- వచ్చే సోమ, మంగళ వారాల్లో నూతన అక్రిడేషన్ జారీ విధివిధానాలపై చర్చిద్దాం
- ఇండ్ల స్థలాల జారీ ప్రక్రియ కోర్టు పరిధిలోని అంశం
- ఎలా చేస్తే జర్నలిస్టులకు మేలు చేకూరుతుందో... న్యాయ నిపుణుల సలహా తీసుకుంటున్నాం
- టీయూడబ్ల్యూజే (ఐజేయూ) 4వ జిల్లా మహాసభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**వైరా/ జులై 24,ప్రజావినికిడి:** ఏ నిమిషం కూడా జర్నలిస్టులను మర్చిపోను. విస్మరించనని. ఇందిరమ్మ ప్రభుత్వ ఏర్పడ్డంలో జర్నలిస్టుల పాత్ర కూడా కీలకమని. గత 18నెలలుగా ప్రజాపాలన సజావుగా సాగడంలో వారి సహకరం ఉందని. వారి న్యాయపరమైన కోరికలు తీర్చడానికి ఇందిరమ్మ ప్రభుత్వం ఎప్పుడూ ముందే ఉంటుందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. వైరాలోని శబరి గార్డెన్స్‌లో గురువారం జరిగిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) 4వ జిల్లా మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..రంగ రంగ వైభవంగా వైరా పట్టణంలో ఏర్పాటు చేసుకున్న ఐజేయూ మహాసభకు నేను రావడం ఆనందంగా ఉంది. పదేండ్ల పాటు అధికారంలో ఉన్న ఆనాటి ప్రభుత్వంలో నేనూ కొంతకాలం ఉన్నప్పటికీ మీకోసం ఏమి చేయలేని నిస్సహాయక స్థితిలో కొనసాగాను. ఈ సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను, నిజాన్ని వెలికితీయడంలో మీరు పడ్డ బాధలు నాకు తెలుసు. ఈ జిల్లాలోనే కాదు.రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది ఇబ్బందులు పడ్డ జర్నలిస్టులు ఉన్నారు. మీరు కోరుకున్న మూడు కోరికల్లో ఒకటి ఇండ్ల స్థలాల కేటాయింపు సుప్రీం కోర్టు పరిధిలో ఉంది. ఎలా చేస్తే జర్నలిస్టులకు మేలు చేకూరుతుందో.న్యాయ నిపుణుల సలహా తీసుకుంటున్నాం. నూతన అక్రిడేషన్ జారీ విధివిధానాలపై సోమ లేదా మంగళవారాల్లో చర్చించి ఎలా చేస్తే బాగుంటుందో ఓ నిర్ణయం తీసుకుందాం. దీనిపై ఓ స్పష్టత వస్తే హెల్త్ కార్డులు ఇవ్వడమనేది పెద్ద ఇబ్బంది కాదు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చేదాంట్లో జర్నలిస్టులు కూడా ప్రధాన పాత్ర పోషించారు. ఎట్టి పరిస్థితుల్లో నేను కానీ,



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానీ మీ న్యాయమైన కోరికలను నెరవేర్చే దాంట్లో పాజిటివ్ దృక్పథంతో ముందుంటామని మరోమారు స్పష్టంగా చెప్పదల్చుకున్నాను. ఏదైనా ఓ నిర్ణయం తీసుకుంటే అది కాంప్లికేటెడ్ కావొద్దని ఏ ఒక్కరూ కూడా వేలెత్తి చూపొద్దని ఉద్దేశ్యంతో మీడియా మిత్రుల కోరికల అమలుకు కాస్తా జాప్యం జరుగుతుంది. ఆచరణ సాధ్యం కానీ హామీలు ఈ ప్రభుత్వం ఇవ్వదని పేర్కొంటూ ఈ సభకు ఆహ్వానించిన సభ్యులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతూ మంత్రి పొంగులేటి తన ప్రసంగాన్ని ముగించారు.

# తెలంగాణ కులగణన ఒక మైల్ స్టోన్

(మొదటి పేజి తరువాయి)

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. తెలంగాణలో కులగణన సర్వే ప్రక్రియను 2024లో మేం ప్రారంభించాం. తెలంగాణలో సామాజిక, ఆర్థిక, కుల, రాజకీయ సర్వే సమగ్రంగా జరిగింది. ఇది 88 కోట్ల పేజీల్లో నిక్షిప్తమైంది. ప్రధాని మోదీకి బీసీలపై నిజమైన ప్రేమ లేదు. కొన్ని విషయాల్లో మోదీ సర్కార్ దిగివచ్చేలా రాహుల్‌గాంధీ పోరాటం చేశారు. ఆయన పోరాడినందువల్లే మూడు రైతు చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. కులగణన చేసేందుకు కూడా దిగి వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీపై సీఎం రేవంత్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ బీసీ కాదని.. ఆయన కన్వర్టెడ్ ఓబీసీ అంటూ కామెంట్స్ చేశారు. కన్వర్టెడ్ అయిన మోడీ బీసీల కోసం ఏం చేయరని విమర్శించారు. బీజేపీ మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ కుల గణనకు వ్యతిరేకమని ఆరోపించారు. భారత్ జోడో యాత్రలో కుల గణన చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని.. ఆయన మాట ప్రకారం తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కుల గణన సర్వే విజయవంతంగా నిర్వహించామన్నారు. రాహుల్ గాంధీ మాటే తమకు లక్ష్మణ రేఖ అని స్పష్టం చేశారు. దేశానికి ఒక దిశను



చూపించేలా కులగణన సర్వే చేశామని.. తద్వారా కుల గణనపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. మొదటి నుంచి క్యాస్ట్ సెన్సస్‌కు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని తెలంగాణలో విజయవంతంగా కుల గణన పూర్తి చేసి మన దారిలోకి తీసుకొచ్చామని చెప్పారు. చివరకు జనగణనలో కుల గణన చేసేలా ప్రధాని మోడీ అంగీకరించక తప్పని పరిస్థితి తెచ్చామన్నారు. మొత్తానికి మోడీని రాహుల్ గాంధీ రూట్లోకి తీసుకురాగలిగామని.. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్త జనగణనలో కుల గణన చేయాలని నిర్ణయించడం రాహుల్ గాంధీ సక్సెస్ అని అన్నారు. తెలంగాణ మోడల్ ను వివిధ రాష్ట్రాల్లో ఎంపీలు చెప్పాలనదే మా ఆలోచన అని.. అందుకోసమే ఈ పవర్ పాయింట్ ప్రజంటేషన్ అన్నారు. కులగణన కేవలం సర్వేనే కాదని.. ఇది సొసైటి మెగా హెల్త్ చెకప్ అని అభివర్ణించారు. కుల గణన సర్వే ఆధారంగా తెలంగాణలో బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించామని.. ఇందుకు ఉద్దేశించిన మూడు బిల్లులను అసెంబ్లీలో ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్ ఉభయ సభల్లో ఈ బిల్లుల ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని మీరే ఒప్పించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వంపై పార్లమెంట్లో మీరు కొట్లాడండి.. బయట జంతర్ మంతర్ దగ్గర మేం కొట్లాడుతామన్నారు. కులగణనపై సోనియా గాంధీ ఇచ్చిన లేఖ నాకు సర్వస్వమని అన్నారు. కుల గణన సర్వేలో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు వివరాలు ఇవ్వలేదని.. వారి ముగ్గురిని తెలంగాణ జనభా నుంచి తీసేశామన్నారు. అంతకుముందు తెలంగాణ డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే ఇవాళ దేశానికి దిక్సూచిగా మారిందని అన్నారు. రాహుల్ గాంధీ హామీ మేరకు రాష్ట్రం అధికారంలోకి రాగానే కులగణన చేపట్టామని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి 150 ఇళ్లను ఒక బ్లాక్‌గా విభజించి సమగ్రమైన సర్వే నిర్వహించినట్లు- వివరించారు. కాంగ్రెస్ ఒత్తిడితో దేశవ్యాప్తంగా కులగణన చేసేందుకు కేంద్రం దిగి వచ్చిందని తెలిపారు.

# 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ

**దేశ జీడీపీలో 5 శాతానికి పైగా తెలంగాణ వాటా**

**ఇదే లక్ష్యంతో ముందుకు వెళుతున్నప్రభుత్వం ఈ లక్ష్యసాధనలో పెట్టుబడులు పెట్టండి**

**ఇన్వెస్టోపియా గ్లోబల్' సమ్మిట్‌లో ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు**

హైదరాబాద్, **జులై 24,ప్రజావినికిడి:** తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చి దిద్దాలనేదే మా ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఈ లక్ష్య సాధనలో పాలుపంచుకోవాలని యూఏఈ పారిశ్రామికవేత్తలను శ్రీధర్ బాబు కోరారు. గురువారం హెచ్ఐసీసీలో యూఏఈ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించిన ఇన్వెస్టోపియా గ్లోబల్' సమ్మిట్‌లో మాట్లాడారు. అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సును ఆయన లాంఛనంగా ప్రారంభించారు. 'భౌగోళికంగా చిన్నదైనా, ఆశయాలు, ఆచరణలో మాత్రం తెలంగాణ చాలా పెద్దది. స్వల్ప కాలంలోనే ఫీనిక్స్ పక్షిలా ఎదిగి ఇతర రాష్ట్రాలకు అభివృద్ధి, సంక్షేమంలో ఆదర్శంగా నిలిచింది. 2024-25లో జీఎస్‌డీపీలో 8.2 శాతం వృద్ధి నమోదైంది. ఇది జాతీయ సగటు-(7.6శాతం) కంటే ఎక్కువ. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతానికి పైగా ఉంది అందుకే తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 టిలియన్ డాలర్లకు చేర్చడమే ప్రభుత్వ సంకల్పమని శ్రీధర్‌బాబు అన్నారు.రాష్ట్రంలో డ్రై పోర్ట్‌లు, మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులు, పారిశ్రామిక కారిడార్ల విస్తరణకు ప్రణాళికలు రూపొందించాం. నెట్-జీరో పారిశ్రామిక పార్కులు, ఈవీ జోన్లు, గ్రీన్ లాజిస్టిక్ హబ్‌లు, రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్), మెట్రో ఫేజ్ - 2 వంటి ప్రాజెక్టులు పారిశ్రామికా భివృద్ధికి మరింత ప్రోత్సాహం ఇవ్వనున్నాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి



చేయబోతున్న ఫ్యూచర్ సిటీ-.. ఫిన్టెక్, క్లైమేట్‌టె-క్, స్మార్ట్ మొబిలిటీ- ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా మారబోతోంది. డేటా సెంటర్లు, గ్లోబల్ క్యాపబిలిటీ- సెంటర్లు, ఏఐ ల్యాబ్‌లు, ఏరోస్పేస్ క్లస్టర్లలో వేగవంతమైన వృద్ధి నమోదవుతోంది. ఏడాదన్నర వ్యవధిలో కొత్తగా 3.2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించాం. 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో యూఏఈకి తెలంగాణ ఎగుమతులు 2.5 రెట్లు- పెరిగాయి. ఇందులో ఫార్మా, ఏరోస్పేస్, డిజిటల్ సేవలు, ఫుడ్ ప్రాసెసింగ్ కీలక పాత్ర పోషించాయి. ఇప్పటికే యూఏఈకి చెందిన లులు గ్రూప్, డీపీ వరల్డ్, నాఫ్కో వంటి కంపెనీలు ఇక్కడ పెట్టు-బడులు పెట్టాయి. మరింత మంది పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి. యూఏఈ మాదిరిగానే తెలంగాణ కూడా సమయం, నమ్మకం, పరివర్తనకు విలువ ఇస్తుంది. ఇక్కడ ఏఐ, లైఫ్ సైన్సెస్, గ్రీన్ హైడ్రోజన్, లాజిస్టిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆగ్రో ఎగుమతులు, ఏరోస్పేస్, డిఫెన్స్ తయారీ రంగాల్లో మంచి అవకాశాలు ఉన్నాయని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శుక్రవారం 25 జూలై 2025



# నల్ల బాలును పరామర్శించిన కేటీఆర్



**ప్రజావినికిడి,(పటాన్‌చెరు):** పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఇంద్రేశం గ్రామంలో ఇటీవల ప్రభుత్వ వ్యతిరేకంగా సోషల్ మీడియాలో వ్యక్తీకరణ చేసిన కారణంగా అక్రమంగా అరెస్టైన సోషల్ మీడియా యాక్టివిస్ట్ నల్ల బాలు శశిధర్ గౌడ్ నివాసాన్ని ఈ రోజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే.తారక రామారావు (కేటీఆర్)సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్బంగా ఆయనతో పాటు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి,పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, పటాన్చెరు మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ అనంతరం నల్లబాలు కుటుంబ సభ్యులతో కలిసి కేటీఆర్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ మీతో ఉంది,అండగా నిలుస్తుంది అని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు..

**జిన్నారం మండలం బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాదారం గ్రామంలో నిర్వహించిన బి ఆర్ స్ పార్టీ నాయకులు కార్యకర్తలు..**





**ప్రజావినికిడి,(జిన్నారం):** గురువారం రోజు బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ మాజీ మంత్రి కే.టీ.ఆర్ జన్మదినం సందర్బంగా జిన్నారం మండలం మాదారం గ్రామంలో కేక్ కట్ చేసి మొక్కలు నాటి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిది గా రాష్ట్ర నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్ , సురేందర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు రాజేష్, శివరాజ్, ఆంజనేయులు, నరేందర్,జనార్ధన్, ప్రభాకర్ రెడ్డి,భార్గవ్, సత్యనారాయణ, రవీందర్ సార్,మోహన్,గణేష్, రామకృష్ణ, ఆంజనేయులు, శ్రీకాంత్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,రాజు, సతీష్, ఆంజనేయులు, కదీర్,బిక్షపతి, శ్రీనివాస్, రమేష్, నర్సింగ్ రావు, విష్ణు,మల్లేష్, మహేందర్,రాజు గౌడ్, భవాని సింగ్,శ్రీను, నిఖిల్,గణేష్,బాలేష్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిదలలో కేటీఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజావినికిడి,(సంగారెడ్డి):** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని సిజిఆర్ కార్యాలయంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,కేటీఆర్ నాయకత్వం రాష్ట్రానికి విశేషమైన ప్రగతిని తీసుకువచ్చిందని ప్రశంసించారు. గ్రామీణాభివృద్ధి, యువత ఆకాంక్షలకు న్యాయం చేయడంలో ఆయన పాత్ర కీలకమన్నారు. కేటీఆర్ లాంటి ప్రజానేత జన్మదినాన్ని జరపడం గొప్ప గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు. వేడుకల్లో మాజీ సర్పంచ్ లు శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్ దోమడుగుశంకర్, శ్రీనివాస్,నాయకులు దేవేందర్ రెడ్డి, మొగులయ్య,మంద భాస్కర్ రెడ్డి,పొన్నాల శ్రీనివాస్ రెడ్డి,వినోద్, గోపాల్,రమేష్, చంద్రశేఖర్, సంజీవరెడ్డి, ఆంజనేయులు యాదవ్,యాదిరెడ్డి, గోపాల్,మహేష్,ప్రవీణ్ రెడ్డి,మల్లేష్, పద్మారెడ్డి,కర్ణాకర్ రెడ్డి, భార్గవ్ చారి,పలువురు మాజీప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, పాల్గొన్నారు.

# కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**

తెలంగాణ రాష్ట్ర భారస పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



# పటాన్చెరు నియోజకవర్గంలో "గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమం ఘనంగా నిర్వహణ






**ప్రజావినికిడి,(పటాన్చెరు):** గురువారం రోజు పటాన్చెరు నియోజకవర్గం రామచంద్రపురం డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో, మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని "గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమాన్ని పటాన్చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా భూమి ఆకాశం ఓర్ఫనేజ్ ట్రస్ట్ సహకారంతో విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ చేపట్టబడింది. అలాగే 10వ తరగతిలో ప్రతిభ కనబర్చిన ముగ్గురు విద్యార్థులకు నగదు బహుమతులుగా వరుసగా ?4000, ?3000, ?2000లను అందచేసిన పటాన్చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ శ్రీ ఆదర్శ్ రెడ్డి,భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి,రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య అంతకుముందు వారు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్,జగన్నాథ్ రెడ్డి, బి.ఆర్.ఎస్ సర్కిల్ ప్రెసిడెంట్ పరమేష్ యాదవ్,డివిజన్ ప్రెసిడెంట్ బూన్,సర్కిల్ యూత్ ప్రెసిడెంట్ నరసింహ,మహిళా ప్రెసిడెంట్ రాణి యాదవ్,మైనార్టీ సెక్రెటరీ గౌస్,డివిజన్ మైనార్టీ ప్రెసిడెంట్ అజీముద్దీన్,బి.ఆర్.ఎస్ నాయకులు కుతుబుద్దీన్, అబ్బు,జాకీర్,నరేష్, మహేందర్ రెడ్డి,అప్పల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ప్రభుత్వంలోనే సంక్షేమం

**తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి..**





**ప్రజావినికిడి,(ఖమ్మం):** ఖమ్మం నగరంలోని 59వ డివిజన్,60వ డివిజన్లో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం దానవాయిగూడెంలోని కార్తికేయ ఫంక్షన్ హాల్లో 1వ,59వ,60వ డివిజన్లకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ ప్రభుత్వం పేదల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఉచిత రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, హాస్టల్ మెస్,కాస్మొటిక్ ఛార్జీల పెంపు వంటి పథకాలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. పేదల జీవితాల్లో మార్పు కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ మూడు డివిజన్ల పరిధిలో 150 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందించామని, విడతల వారీగా లబ్ధిదారులకు రూ.5 లక్షలను వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఏ ఆడబిడ్డ ఇల్లు రాలేదని బాధపడొద్దని, రాబోయే మూడు విడతల్లో మిగిలిన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాక ఈ మూడు డివిజన్ల పరిధిలో రోడ్లు,డ్రైన్లు,ఇతర అభివృద్ధి పనులకు సుమారు రూ.23 కోట్లు కేటాయించడం జరిగిందని మంత్రి వెల్లడించారు. గత పదేళ్లలో ఆనాటి ప్రభుత్వం చేయనిది, మన ఇందిరమ్మ ప్రభుత్వం 18 నెలల్లో చేసి చూపిందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ బాబు,ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, టీపీసీసీ మహిళా కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, స్థానిక కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడేషన్ కార్డుల జారీకి ముందే పత్రికలను ఎంప్యానల్ మెంట్ చేయండి..

**చిన్న పత్రిక నిర్వహణ గగనంగా మారుతుంది..**

**నెలకు 50 వేలు లేనిదే చిన్న పత్రికలను నిర్వహించడం సాధ్యపడదు..**

**చిన్న పత్రికలకు జిల్లాకు ఒక అక్రిడేషన్ కార్డు, హైదరాబాద్, రంగారెడ్డి,మేడ్చల్ జిల్లాలకు ఆరు చొప్పున ఇవ్వాలి..**

**చిన్న పత్రికలను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి ఓటమిపాలయ్యింది, రేవంత్ సర్కార్ అలా చేయదనుకుంటున్నాము**

**చిన్న పత్రికల బాగు కోసం తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం ఎప్పుడు ముందుంటుంది..**

TELANGANA JOURNALIST SANKSHEMA SANGHAM (TJSS)



**ప్రజావినికిడి,(హైదరాబాద్):** తెలంగాణ సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి చిన్న పత్రికలపై కక్ష సాధింపులు చేస్తున్నారా అన్న సందేహం కలుగుతుంది. గత 11 సంవత్సరాల నుండి దాదాపు 300 పత్రికల వరకు ఎంప్యానల్ మెంట్ నోచుకోలేక పేపర్ నిర్వహించడం గగనంగా మారుతున్న ఇప్పటివరకు ఎంపానల్ చేయకుండా అక్రిడేషన్ జారీ చేస్తామని ప్రకటించడం విడ్డూరంగా ఉంది. పత్రికారంగాన్నే అనగదొక్కడానికి గత కెసిఆర్ ప్రభుత్వం అనేక విధాలుగా ప్రయత్నించింది సఫలమైంది కూడా అదే తరహాలో రేవంత్ రెడ్డి సర్కార్ సైతం చిన్న పత్రికలపై కక్ష సాధింపు చర్యలు చేస్తుందని దానికి సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి సై అనడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఎం పానెల్మెంట్ చేయక రేటు కార్డు ఇవ్వక చిన్న పత్రికల నిర్వహణ చేయడం చాలా ఇబ్బందికరంగా మారిందని ఒక్కొక్క పత్రిక నిర్వహించడానికి నెలకు 50,000 తప్పనిసరిగా చిన్న పత్రికల యజమానులు భరించాల్సి వస్తుంది. జర్నలిజం పిచ్చిలో చాలామంది ఇలా పత్రికల నిర్వహించుకుంటూ అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇల్లు,ఇంటి వాళ్లది బంగారం సైతం కుదబెట్టి నిర్వహిస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎం పానెల్ ఇప్పుడు చేస్తాం,అప్పుడు చేస్తామంటూ చిన్నపత్రికలపై కక్ష సాధింపులు చేసిన కేసీఆర్ సర్కార్ పత్త లేకుండా పోయింది. అదే తరహాలో ఇప్పుడు రేవంత్ సర్కార్ కూడా చిన్న పత్రికలను అనగదొక్కడానికి చూస్తోందా.? అందుకోసమే ఇప్పటివరకు ఎంపానల్ చేయడం లేదా అని తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం ప్రశ్నిస్తోంది. మార్పు రావాలి అని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పత్రికల నిర్వహణలో మార్పు వచ్చిన వాళ్ళని ఆదుకోవడంలో ప్రభుత్వానికి ఇంకా మార్పు రాలేదా అని చిన్న పత్రికల యాజమాన్యాలు ప్రశ్నిస్తున్నారు. చిన్న పత్రికలను ఎం పానెల్మెంట్ చేసి ఒక్కొక్క జిల్లాకు ఒక్కొక్క అక్రిడేషన్ కార్డు చొప్పున ఇవ్వడంతో పాటు రంగారెడ్డి,మేడ్చల్, హైదరాబాద్ జిల్లాలలో ఆరు చొప్పున అక్రిడేషన్ కార్డుల జారీ చేస్తే వాళ్లకు ఎంతో ఊరట కలుగుతుందని దీనిపై తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం కూడా పలుసార్లు మంత్రి పొంగిలేటి దృష్టికి తీసుకువచ్చిన ఇప్పటివరకు స్పందించకపోగా ఇప్పుడు అక్రిడేషన్ కార్డులు జారీ చేస్తామని చెప్పడం విడ్డూరంగా మారింది. చిన్న పత్రికల సమస్యలను గాలికి వదిలేసి పెట్టుబడిదారులు, బిజినెస్ మెన్లు నిర్వహించే పత్రికల బాగు కోసమే ప్రభుత్వ ఆరాటం తప్ప చిన్న పత్రిక బాగు కోసం చిత్తశుద్ధి కరువైందని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం మండిపడుతోంది. ఇప్పటికైనా మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి చిన్న పత్రికలను ఎంపానెల్ మెంట్ చేసిన తర్వాతనే అక్రిడేషన్ జారీ చేయాలని చిన్న పత్రిక మంచి రేట్ కార్డు ఫిక్స్ చేసి ఆదుకోవాలని కోరుతున్నారు.

# విద్యార్థుల భద్రత కోసమే పాఠశాలలో సీసీ కెమెరాలు.

## పాపిరెడ్డి గూడ పాఠశాలకు సోలార్ సీసీ కెమెరాలు అందించిన

### మాజీ జెడ్పిటిసి సభ్యురాలు తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి.



**ప్రజావినికిడి, (కేశంపేట):** మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ పాఠశాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా,విద్యార్థుల భద్రత కోసమే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలనే సంకల్పంతోనే పాఠశాలకు సీసీ కెమెరాలు ఇవ్వడం జరిగిందని కేశంపేట మాజీ జెడ్పిటిసి సభ్యురాలు తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి అన్నారు.మండల పరిధిలోని తన సొంత గ్రామమైన పాపిరెడ్డి గూడ గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ కు సోలార్ తో కూడిన సీసీ కెమెరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఇవ్వడం జరిగిందని మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి సభ్యురాలు తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ, సీసీ కెమెరాల ద్వారా పాఠశాలలో భద్రత పెరగడమే కాకుండా, విద్యార్థులు, సిబ్బంది,ఆస్తులు సురక్షితంగా ఉంటాయన్నారు. పాఠశాలలో విద్యార్థుల భద్రత మా బాధ్యత అని ప్రత్యేక కార్యక్రమంలో భాగంగానే పాఠశాలకు సోలార్ తో కూడిన సీసీ కెమెరాలు అందించడం జరిగిందన్నారు.పాఠశాలలో ఎలాంటి సంఘటన



జరగకుండా ఉండడానికి,ఎప్పటికప్పుడు పాఠశాలలో ఏదైనా జరిగినప్పుడు తెలుసుకోవడానికి ఈ సీసీ కెమెరాలు ప్రధాన పాత్ర ఉంటుందని తెలిపారు.ప్రతి ఒక్కరూ విద్యార్థుల భద్రత మా బాధ్యత అనే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

# అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి..

### వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రజలకు అవగాహనా కల్పించాలి.. ఇంచార్జి ఎంపిడివో కిష్టయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం..





**ప్రజావినికిడి,(కేశంపేట):**
అధికారులందరూ అప్రమత్తంగా ఉంటు ఎప్పటికప్పుడు సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు కేశంపేట ఇంచార్జి ఎంపిడివో కిష్టయ్య..గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంచార్జి ఎంపిడివో కిష్టయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో తహసీల్దార్ ఆజం ఆలీ తో కలిసి వివిధ శాఖలపై చర్చించారు.ఈ సందర్బంగా ఎంపిడివో,తహసీల్దార్ మాట్లాడుతూ,వర్షాకాలం సందర్భంగా జరగబోయే విపత్తుల గురించి మండలంలోని అందరు లైన్ డిపార్ట్మెంట్లు అధికారులకు అలాగే పంచాయతీ కార్యదర్శులకు సమావేశం ఏర్పాటు చేసి వర్షాకాలంలో ఇలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా పాత ఇండ్లను గుర్తించి,ప్రత్యేక లిస్టు తయారు చేసుకోవాలని ఆదేశించారు.అదేవిధంగా చెరువులు,కుంటలు ఉన్న దగ్గర ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలని సూచించారు.రోడ్లు తెగిపోయే వాటిని వెంటనే గుర్తించి మరమ్మత్తులకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రస్తుతం వర్షాకాలం కావున మంచినీటి సరఫరా మరియు పారిశుధ్యం పై తగు చర్యలు తీసుకొని,గ్రామాల్లో ప్రజలు ఎలాంటి అనారోగ్యానికి గురి కాకుండా ముందస్తు జాగ్రత్తగా ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.
ముఖ్యంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు,సిబ్బందితో కలసి గ్రామాల్లో ప్రజలకు అవగాహనా కల్పించాలని సూచించారు.వర్షాకాలం కావున అనారోగ్య సమస్యలకు గురయ్యే అవకాశాలు కాబట్టి ప్రజలు అప్రమత్తం ఉండేలా సిబ్బంది తెలిపేలా వైద్య అధికారులు చెప్పాలని అన్నారు.ఈ సమావేశంలో విద్యుత్ శాఖ అధికారులు,నోడల అధికారి ఏఈ ఆర్డబ్ల్యూఎస్.మండల ప్రాథమిక ఆరోగ్య శాఖ అధికారిణి నికిత,విద్యాధికారి మరియు పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.

# మానవత్వం పరిమళించే,,


## పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ఔదార్యం..

### కేటీఆర్ జన్మదిన సందర్భంగా తల సేమియా బాధితులకు రూ.3 లక్షల చెక్కు అందజేత..

### సామాజిక సేవలను ఉద్భృతం చేయాలని కేటీఆర్ పిలుపు..

### ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిని అభినందించిన కేటీఆర్,మాజీ ఎంపీ మాలోత్ కవిత

### తెలంగాణ మార్గదర్శి కేటీఆర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి..






**ప్రజావినికిడి,(షాద్ నగర్):** ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని ఈ విషయంలో పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి నిరూపించారని,తల సేమియాతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తుల సహాయార్థం తన జన్మదినాన్ని పురస్కరించుకొని మూడు లక్షల రూపాయలు చెక్కు తన చేతుల ద్వారా అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారకమరామారావు (కేటీఆర్) అభినందించారు. బిఆర్ఎస్ నేత కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ లో జరిగిన జన్మదిన వేడుకలకు మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా హాజరయ్యారు. కేటీఆర్ చేతుల మీదుగా 3లక్షల చెక్కును ఎమ్మెల్సి నవీన్ కుమార్ రెడ్డి తల సేమియా వ్యాధిగ్రస్తులకు చెక్కును అందజేశారు. మహబూబాబాద్ మాజీ ఎంపీ మాలోతు కవిత తదితరులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వెంట ఉన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని అభినందిస్తు ఇలాంటి సామాజిక సేవ కార్యక్రమాలు ఎంతో సంతృప్తిని ఇస్తాయని ఆయన పేర్కొన్నారు. తల సేమియా వ్యాధిగ్రస్తులను సామాజికంగా ప్రతి ఒక్కరు ఏదో ఒక విధంగా ఆదుకోవాల్సిన అవసరం ఉందని కేటీఆర్ సూచించారు. తన జన్మదినం సందర్భంగా పెద్ద ఎత్తున సామాజిక సేవ కార్యక్రమాలు ఆర్థికంగా ఇతర రూపకంగా చేపట్టిన అభిమానులకు పార్టీ ప్రజాప్రతినిధులకు అందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వ్యాధి గ్రస్థులకు వైద్య సహాయర్థం ఉమ్మడి పాలమూరు జిల్లా తరపున 3 లక్షల ఆర్థిక సాయాన్ని చెక్కు ద్వారా కేటీఆర్ చేతుల మీదుగా అందజేయడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని ఆయన తెలిపారు.ఇలాంటి పుట్టినరోజులు కేటీఆర్ ఎన్నో జరుపుకోవాలని రాష్ట్రానికి మార్గదర్శకంగ నిలవాలని తెలంగాణ అభివృద్ధి విషయంలో ఒక దిక్సూచిగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణలో రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ మాలోతు కవిత నవీన్ కుమార్ రెడ్డిని అభినందించారు.

# హిందు దేవాలయాల

# పరిరక్షణ కోసం పని చేస్తాం..



**ప్రజావినికిడి, (ఆబిడ్స్):** దేశంతో పాటు ప్రపంచంలో ఉన్న పురాతన హిందు దేవాలయాల పరిరక్షణ కోసం పని చేస్తామని అల్ ఇండియా ఓల్డ్ టెంపుల్ రెనోవేషన్ ట్రస్ట్ చైర్మన్ ఆర్.కె జైన్, ఉపాధ్యక్షుడు జస్మాత్ పటేల్ లు అన్నారు. హైదరాబాద్ నాంపల్లిలోని ఓ హోటల్ లో నిర్వహించిన



సమావేశంలో ఏపీ, కర్ణాటక రాష్ట్రాలకు ట్రస్ట్ ప్రతినిధులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,తమ ట్రస్ట్ ద్వారా ఇప్పటికి శ్రీలంక దేశంలో మూడు పురాతన ఆలయాలను పునఃనిర్మించమని తెలిపారు.ఏపీలో బుద్ధుడి ఆలయం మరమ్మత్తులు చేసేందుకు అనుమతి వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 100 వరకు పురాతన ఆలయాలను గుర్తించామని, ప్రభుత్వం నుండి అనుమతి రాగానే పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు.ప్రభుత్వం 50 శాతం నిధులు కేటాయిస్తే,ట్రస్ట్ తరుపున మరో 50 శాతం నిధులను సమకూర్చి, దేవాలయాలను పూర్వ వైభవం తీసుకొస్తామని తెలిపారు.దుబాయ్ దేశంలో పురాతన శివాలయం మరమ్మతులకు అక్కడి ప్రభుత్వం అనుమతితో పాటు నిధులను కేటాయించిందున త్వరలో పనులు ప్రారంభం అవుతాయన్నారు. ఎక్కడైనా శిథిలావస్థలో హిందు దేవాలయాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

# పల్లాడియం కార్బన్ దొంగల ముఠా అరెస్ట్

## 1.52 కోట్ల విలువైన పల్లాడియం



**ప్రజావినికిడి,(సంగారెడ్డి):** సంగారెడ్డి జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ పోలీస్ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, పల్లాడిఎమ్ కార్బన్ దొంగల ముఠా అరెస్టు చేసినట్లు తెలిపారు. సిసిఎస్ ఐడియా బొల్లారం పోలీసుల సంయుక్త ఆపరేషన్లో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి 1.52 కోట్ల విలువైన పల్లాడిఎం కార్బన్ స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.నిందితులు అమూల్ బాపు, రవీంద్ర భగవన్,గణేష్ మహదేవ్ రాథోడ్, అరెస్టు చేయడం జరిగింది.

# పూర్వ విద్యార్థులూ. కదిలి రండి

### మేము సైతం అంటూ అడిగేయండి

### అతి పురాతన చరిత్ర కలిగిన ఫరూక్ నగర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల..

### అందరం చెయ్యేస్తే అభివృద్ధి వెలుగులు..

### మనబడిని కాపాడుకుందాం.. అక్షర చరిత్రకు ఆయువు పోదాం..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** అది స్వాతంత్ర సమరాన్ని చూసిన బడి స్వాతంత్ర సమరయోధులను తయారు చేసిన బడి.. ఎందరో మేధావులు అక్షర యాత్రకు పునాదులు వేసిన విద్యాలయం. నియోజకవర్గంలో తొలి దశలో నిర్మించబడిన అక్షరాల ఆలయం.ఈ బడిలో చదివి ఉన్నత స్థాయిలో ఎదిగిన విద్యార్థులు ఎందరో ఉన్నారు.వారంతా ఈరోజు వివిధ హోదాలలో ముందుకు సాగుతున్నారు. వారందరికీ ఇదే పిలుపు..మనబడి ని కాపాడుకుందాం మేము సైతం అంతకు ముందుకు కదిలి చేయి చేయి కలుపుదాం పూర్వ విద్యార్థులు గా మన బాధ్యతను నెరవేర్చుకుందాం..

**పదండి ముందుకు..**

మన పాఠశాల పూర్వవైభవాన్ని అందుకోవాలంటే మనమంతా కలిసికట్టుగా ముందుకు రావాలి. ఒకరికొకరం తోడుగా ఉండి ఉడతా భక్తితో సాయం చేసుకోగలిగితే ఈ పాఠశాల బాగుపడుతుంది. ఇప్పటికే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గాని, ఎన్జీవో సంస్థలు గాని తమ వంతు సాయాన్ని అందించి పాఠశాలకు తక్షణం అవసరమైన ప్రగతి సేవలు అందిస్తున్నారు.పూర్వ విద్యార్థులుగా మనం కూడా ఒక అడుగు ముందుకు వేస్తే ఈ సేవలు మరింత విస్తృతం అవుతాయి.పాఠశాల ప్రగతి దిశగా పరుగులు పెడుతుంది.మనం చేసే ఈ సాయం చరిత్రలో నిలిచిపోతుంది.పూర్వ విద్యార్థులుగా మనం చదివిన పాఠశాల రుణం తీర్చుకునే అవకాశం మనకు కలుగుతుంది.కాబట్టి విద్యార్థులు ముందుకు రండి. మన అక్షరాల దేవాలయాన్ని కలిసి బాగు చేసుకుందాం.. జట్టుగా కాపాడుకుందాం..

మేము సైతం పేరిట ఏర్పాటు అవుతున్న పూర్వ విద్యార్థుల జట్టులో చేరాలనుకునే పూర్వ విద్యార్థులు కింది నెంబర్లను సంప్రదించండి. 9666673155, 8008573907..

# ఆ ఒక్క పథకంతో విప్లవాత్మకమార్పు

## మహాలక్ష్మిపై సిఎం రేవంత్ ఎక్స్‌లో పోస్ట్

హైదరాబాద్, **జులై 24,ప్రజావినికిడి:**




ఒక సంక్షేమ పథకం అనేక విప్లవాత్మక మార్పులకు కారణమైందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ఆడబిడ్డలకు ఆర్థిక భారాన్ని తగ్గించిందన్నారు. ఆరోగ్య రక్షణకు ఆసరాగా నిలిచిందని పేర్కొన్నారు. ఒక్క పథకం వల్ల ఆర్టీసీ సంస్థ అప్పుల నుంచి గట్టెక్కిందని తెలిపారు. 200 కోట్ల జీరో టికెట్లతో సరికొత్త రికార్డుకు చేరుకుందని వివరించారు. ఆర్టీసీకి ప్రాణం పోసిన ప్రతి ఉద్యోగి, సిబ్బంది, కార్మికులకు సీఎం శుభాకాంక్షలు తెలిపారు. సంస్థ యాజమాన్యానికి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అభినందనలు తెలిపారు. ఈ ఒక్క పథకం వల్ల ఆర్టీసీలో ఆడబిడ్డల ఆక్యుపెన్సీ 35 నుంచి 60 శాతానికి పెరిగింది. ప్రజాపాలన ప్రారంభమయ్యే నాటికి ..ఇక ఆర్టీసీ కథ కంచికే అన్నట్లు-గా పరిస్థితి ఉండేది. పేదవాడి ప్రగతి రథ చక్రం ఇక చరిత్ర పుటల్లోకి జారి పోతుందనే విధంగా ఉండేది. అక్కడ నుంచి మొదలైన ప్రయాణం నేడు 200 కోట్ల జీరో టికెట్లతో ఆడబిడ్డలకు సాయం చేసిందని రేవంత్‌రెడ్డి తెలిపారు.

----------------

# బిఆర్ఎస్,కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలు

## సిఎం రేవంత్ వైఖరిలో మార్పేనిదర్శనం

## ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరంలపై నత్తనడక విచారణలు

## బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ విమర్శలు



హైదరాబాద్, **జులై 24,ప్రజావినికిడి:** తెలంగాణలో మరోసారి బీఆర్ఎస్ – కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాల అసలైన రూపం బయటపడిందని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ప్రకటన విడుదల చేశారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం తదితర కేసులపై నత్తనడక విచారణలు రేవంత్ చిత్తశుద్ధిపై అనుమానలు కలుగుతున్నాయని అన్నారు. ఇందులో ఆమె అనేక అంశాలపై తనదైన శైలిలో వివరించారు. రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టే 'హైడ్ అండ్ సీక్' రాజకీయ నాటకం కొనసాగుతోందని, రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఫోన్ ట్యాపింగ్, వ్యక్తిగత నిఘా, గోప్యత ఉల్లంఘనలపై రేవంత్ రెడ్డి తీవ్రంగా ఆరోపణలు చేశారన్నారు. తనతో పాటు తన కుటుంబం ఫోన్లు ట్యాపింగ్ కు పాల్పడ్డారని మాట్లాడారని.. కానీ, ఇప్పుడు ఆయన అవన్నీ మరిచినట్టుగా, ఫోన్ ట్యాపింగ్ జరిగి ఉంటే తనకు నోటీసులు వచ్చేవి కదా అనే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. అలాంటప్పుడు గతంలో రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలు నాటకమా..? లేక ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీతో కుదిరిన ప్యాకేజీ డీలే కారణమా..? అనే అనుమానం కలుగుతోందని అన్నారు. బీఆర్ఎస్-కాంగ్రెస్ మధ్య ప్యాకేజీ బేరాలు కుదిరాయనడానికి ఇది స్పష్టమైన నిదర్శనమని తెలిపారు. కాంగ్రెస్ – బీఆర్ఎస్ పార్టీలు ప్రజల ముందు కేవలం మాటల యుద్ధం చేసుకుంటూ కుమ్ములాటలు చేసుకుంటూ, చీకట్లో ప్యాకేజీలు కుదుర్చుకుంటు-న్న విషయం మరోసారి స్పష్టమైందన్నారు. ఇక కాళేశ్వరం ప్రాజెక్టు కుంభకోణంపై ఇప్పటికే కేంద్ర వ్యవస్థలు సంచలన విషయాలను బయట పెట్టాయన్నారు. ఈ విషయంలో నాడు పీసీసీ చీఫ్ గా ఉన్న రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్ కుటుంబం వేలకోట్ల రూపాయల అవినీతికి పాల్పడిందని, సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేసి.. అధికారంలోకి వచ్చాక అదే బీఆర్ఎస్ పార్టీకి రక్షణ కవచంగా మారారన్నారు. రూ. 38,000 కోట్లతో ప్రారంభించిన కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయం రూ. 1.2 లక్షల కోట్లకు పెంచిన సంగతి తెలిసిందేనని.. వేల కోట్లు- వృథా చేసినట్లు- కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదికలు స్పష్టంగా పేర్కొన్నాయి. ఈ ప్రాజెక్టులో టెండర్ల మంజూరు, పునర్నిర్మాణ ఖర్చులు, నిర్మాణ వైఫల్యాలపై సంపూర్ణ విచారణ జరగాల్సిన అవసరం ఉందన్నారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క అడుగైనా ముందుకు వేయకుండా, ఈ కేసును నీరుగార్చే కుట్రలకే పాల్పడుతోందన్నారు. గత 19 నెలలుగా కాళేశ్వరం అవినీతి దర్యాప్తు పేరుతో కాలయాపన చేస్తూ.. అసలు దోషులను అరెస్ట్ చేయకుండా విమర్శలకే పరిమితమైందని పేర్కొన్నారు. ఇప్పటి-కై-నా కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి కేసులో సీబీఐ విచారణకు కోరి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి మాత్రమే కాదు.. కేసీఆర్ ప్రభుత్వంలో వెలుగు చూసిన డ్రగ్స్ కేసులు, విద్యుత్ కొనుగోళ్లలో జరిగిన అవినీతి, ఫార్ములా ఈ రేసింగ్ కేసులో నిధుల మళ్లింపు, ల్యాండ్ స్కాంలు, ఉద్యోగ నియామకాలలో చోటుచేసుకున్న అవకతవకలు.. ఈ కేసులన్నింటిపై విచారణ చేపడతామని వాగ్దానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు అసలు దోషులను పట్టుకున్న పరిస్థితి లేదన్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ కుటుంబంతో కుమ్మక్కై అవినీతికి కవచంగా మారిందని తెలిపారు.

------------

# పార్లమెంటులో అదే ప్రతిష్టంభన

న్యూఢిల్లీ, **జులై 24,ప్రజావినికిడి:**ార్లమెంట్ వర్షాకాల సమావేశాలు గురువారం నాలుగో రోజుకి చేరుకున్నారు. బీహార్‌లోని ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ఎస్ఐఆర్ పై చర్చను నిర్వహించాలని ప్రతిపక్షాలు గత నాలుగు రోజులుగా డిమాండ్ చేస్తున్నాయి. ప్లకార్డులు ప్రదర్శించంతో పాటు- వెల్‌లోకి దూసుకువెళ్లి నినాదాలు చేపట్టారు. దీంతో స్పీకర్ ఓంబిర్లా సభను మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా వేశారు. రాజ్యసభ సైతం మధ్యాహ్నానికి వాయిదా పడింది. దీంతో వరుసగా నాలుగో రోజు కూడా ఎలాంటి కార్యక్రమాలు సాగలేదు.

# బీసీ వర్గాల ప్రాధాన్యతనే ముఖ్యం.

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..
## ఢిల్లీకి బయలుదేరి వెళ్లిన ఎమ్మెల్యే శంకర్..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన నేపథ్యంలో ఆయనతో పాటు మరికొందరు ముఖ్యమైన ఆయా శాఖలకు సంబంధించిన మంత్రులు, ఎమ్మెల్యేలు రాష్ట్రానికి కీలకమైన విషయాలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే దిశగా ఢిల్లీ పర్యటన కొనసాగనుందనీ షాద్ నగర్ ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం ఆయన ఢిల్లీ పయనమయ్యారు. శంషాబాద్ ఎయిర్ పోర్టు నుండి ఢిల్లీకి బయలుదేరారు. ముఖ్యంగా బీసీ వర్గాల ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని, పార్లమెంటులో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదింపజేయాలనే లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోదీతో రేవంత్ రెడ్డి కీలక సమావేశం నిర్వహించనున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఈ పర్యటనలో ప్రధానమంత్రి మోదీతో పాటు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కూడా కలవనున్నారనీ పేర్కొన్నారు. బీసీలకు సమా న్యాయం కల్పించేందుకు అవసరమైన చట్టసవరణలపై రాష్ట్రపతి దృష్టికి తీసుకువెళ్లే ప్రయత్నం చేయనున్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి కేంద్రానికి వెళ్లే ఈ అభ్యర్థనకు సానుకూల స్పందన వచ్చే అవకాశాలున్నట్లు ఎమ్మెల్యే శంకర్ భావిస్తున్నారు. ఈ పర్యటనలో కాంగ్రెస్ అగ్రనేతలతోనూ సీఎం సమావేశం కానున్నారనీ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేత సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో భేటీ అయి రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, రిజర్వేషన్ల అంశంపై చర్చించనున్నారని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట రాష్ట్రమంత్రులు,ముఖ్య అధికారులు కూడా ఢిల్లీకి వచ్చారని ఈ పర్యటన రాష్ట్ర రాజకీయ పరిపక్వతకు దోహదపడేలా ఉండనుందనీ తాను కూడా ఢిల్లీకి వెళ్తున్నట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు.

# ప్రెస్ అకాడమీ యూనియన్లకు కాదు..

# జర్నలిస్టుల కోసం పనిచేస్తుంది

- ఏ యూనియన్ అయినా శిక్షణ తరగతులు నిర్వహించేందుకు ముందుకు వస్తే తాము సిద్ధంగా ఉన్నాము
- పేర్లు నమోదు చేసుకోవాలని రెండు నెలల ముందే చెప్పాము
- వెనకబడుతున్న జర్నలిజం ను సోషల్ మీడియాతో పోటీపడే విధంగా చేయాలన్నదే లక్ష్యం
- యూనియన్లు నైతిక నియమావళిని పాటించాల్సిన అవసరం ఉంది
- తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి




**జులై 24,ప్రజావినికిడి:** పదేళ్ల కాలంలో పదవిలో ఉండి ఏనాడు కూడా జర్నలిస్టులకు శిక్షణా తరగతులు నిర్వహించలేదు.. కానీ నేడు పడిపోతున్న జర్నలిస్టుల విలువలను కాపాడాలని లక్ష్యంతో జిల్లాల వారీగా శిక్షణా తరగతులు నిర్వహిస్తుంటే అడ్డుకోవడం ఏమిటని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ మీడియా అకాడమీ యూనియన్లకు అతీతంగా పనిచేస్తుందని, జర్నలిస్టులకు ఏ సమస్యలు వచ్చిన ధైర్యంగా వచ్చి విన్నవించుకోవచ్చు కానీ సంఘాలను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తామంటే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లాలో శిక్షణ తరగతులు నిర్వహిస్తామని గత రెండు నెలల క్రితమే ప్రకటించడం జరిగిందని.. శిక్షణ తరగతులకు వచ్చే జర్నలిస్టులు తమ పేర్లను రిజిస్టర్ చేసుకోవాలని తెలిపామని కానీ వాటిని జర్నలిస్టులు పెడచెవిన పెట్టి ఈరోజు శిక్షణ తరగతులను అడ్డుకునేందుకు యత్నించడం సరికాదని సూచించారు. తెలంగాణ మీడియా అకాడమీ నుండే కాకుండా రంగారెడ్డి జిల్లా డిపిఆర్ఓ ద్వారా పదేపదే చెప్పించడం జరిగిందని తెలిపారు. తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో టీయూడబ్ల్యూజే సహకారంతో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామంటే ఎందుకు జీర్ణించుకోలేకపోతున్నారో వారు విజ్ఞతకే వదిలేస్తున్నామని తెలిపారు. పదేళ్లలో ఏనాడు కూడా శిక్షణ తరగతులు నిర్వహించాలని మరి ఎందుకు చెప్ప లేదు.. నేడు నిర్వహిస్తుంటే ఎందుకు అడ్డుపడుతున్నారో అర్థం కాని ప్రశ్నగానే మిగిలిపోతుంది. వెనుకబడుతున్న జర్నలిజం సోషల్ మీడియాతో పోటీపడే విధంగా చేయాలన్నదే మీడియా అకాడమీ లక్ష్యమని పేర్కొన్నారు. యూనియన్లు ఏవైనా ఉండొచ్చు కానీ నైతిక నియమావళిని పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రెస్ అకాడమీ యూనియన్ల కోసం కాదు జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తుందని పేర్కొన్నారు. శిక్షణ తరగతులు అంటే వాటికి కొన్ని నియమ నిబంధనలు ఉంటాయి.. ఒక తరగతి గదిలో నిర్ణీత విద్యార్థులు ఉంటే ఆ టీచర్ అంత ఉత్సాహంతో పాఠ్యాంశాలను బోధించేందుకు అవకాశం ఉంటుంది.. ఇక్కడ కూడా పరిమితి సంఖ్యకు అనుగుణంగానే జర్నలిస్టులను శిక్షణ తరగతులకు తీసుకోవడం జరిగింది కాబట్టే దాని ప్రకారం ప్రక్రియను కొనసాగించడం జరుగుతుంది. కానీ ఇది తెలియక కొంతమంది తమకేదో నష్టం జరిగిందని ఊహించుకొని ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే నష్టపోయేది వారే. ఏ యూనియన్ అయినా సరే తమకేమీ అభ్యంతరం లేదు.. ఎప్పుడు ఎక్కడ శిక్షణా తరగతులు నిర్వహించేందుకు తెలంగాణ మీడియా అకాడమీ సిద్ధంగా ఉంటుందని చైర్మన్ తెలిపారు.

### శిక్షణ తరగతుల్లో మొదటిరోజు

జర్నలిజంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ భవనంలో రంగారెడ్డి జిల్లా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు నిర్వహిస్తున్న రెండు రోజులపాటు శిక్షణ తరగతుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్తల సేకరణలో సామాజిక ప్రభావం వంటి అంశాలు పూర్తిగా కొత్త రూపం దాల్చాయని ఆయన తెలిపారు. ప్రస్తుతం డిజిటల్ మీడియా రంగం సాంకేతికతతో వేగంగా వార్తల సేకరణ సులభం అవుతుంది తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ సంపాదకులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ జర్నలిజం గతం, వర్తమానం, భవిష్యత్తు – మీడియా ధోరణులు, ఆధునిక యుగంలో మీడియాలో వస్తున్న మార్పుల గురించి వివరించారు. సోషల్ మీడియా యూట్యూబ్ లో వస్తున్న వార్తలు క్షణాల్లో ప్రజల్లో వెళ్తున్నాయని తెలిపారు. సీనియర్ జర్నలిస్ట్ ఉడుముల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఫేక్ న్యూస్, సైబర్ క్రైమ్, సోషల్ మీడియా, ఫ్యాక్టు చెక్, మొదలగునవి టెక్నికల్ గా ఏలా ఉపయోగించాలో జర్నలిస్టులకు సవివరంగా తెలియజేశారు. సీనియర్ జర్నలిస్ట్ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ, నేర వార్తల సేకరణ లో తీసుకోవలసిన జాగ్రత్తలు, చట్టాలపై అవగాహన ఉండాలని, వార్తలు సేకరించే ముందు నిజనిర్ధారణ చేసుకొని చేసుకుని వ్రాయాలని ఆయన సూచించారు, అలాగే నేర వార్తలు లలో చేయాల్సినవి చేయకూడనివి అంశాలపై క్లుప్తంగా వివరించారు. సీనియర్ జర్నలిస్ట్ దిలీప్ రెడ్డి మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం- 2005 గురించి సమగ్రంగా వివరించి జర్నలిస్టుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వర రావు,ఐజేయూ కార్యదర్శి వై నరేందర్ రెడ్డి,టీయూడబ్ల్యూజె రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు సలీమ్ పాషా,కార్యదర్శి మేకల సత్యనారాయణ, రంగారెడ్డి జిల్లా డిపిఆర్ఓ పి.సి. వెంకటేశం, మేనేజర్ శైలేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

# నీరు ఆరోగ్యానికి బలం.





**జులై 24,ప్రజావినికిడి:**
జలం ఆరోగ్యానికి బలం శరీరంలో అనేక అవయవాలు నీటితో నిండి ఉంటాయి ఏమాత్రం అలసటగా అనిపించినా కాసిన్ని నీళ్లు తాగితే ఉపశమనం కలుగుతుంది శరీరానికి కావాల్సిన%శీ%త నీరు తీసుకుంటేనే మేలని నిపుణులు చెబుతున్నారు కాలానికి అనుగుణంగా నీటిని స్వీకరిస్తే అనారోగ్యం సమస్యల నుంచి బయటపడే వీలుంది నిర్దిష్టం మేర జలం తాగితే శరీరం ఉత్తేజంగా ఉంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారుడిఫైడ్రేషన్ ను ఇలా గుర్తించండి మూత్రం ముదురు పసుపుపచ్చగా రావడం శరీరం అలసటగా అనిపించడంనోరు పెదాలు కళ్ళు వాడిపోవడం వంటి లక్షణాలు శరీరం డిహైడ్రేషన్ కు గురైతే కనిపిస్తాయని వైద్య నిపుణులు సూచిస్తున్నారు రోజుకు నాలుగు సార్ల కన్నా తక్కువగా మూత్రం విసర్జనకు వెళ్లిన తరచూ దాహం వెయ్యడం నాలుక తడారడం అయినా డిఫైడ్రేషన్ కు సాంకేతాలే నీటి శాతం ఎంత అవసరమో గ్రహించి శరీరానికి అందించాలని అనంతగిరి ప్రభుత్వ వైద్య నిపుణులు డాక్టర్ పుష్పలత వెల్లడించారు.

### నీటి శుద్ధి యంత్రాల నిర్వహణ ఇలా

నేడు ఇళ్లల్లో ఆర్వో నీటి శుద్ధి యంత్రాలను విరివిగా వాడుకోవాలి శుద్ధి యంత్రాన్ని ఎప్పుడు ఆన్ చేసి ఉంచొద్దు యంత్రంలోని నీటి నిల్వ పైపు లైన్ ను తరచూ శుభ్రం చేసుకోవాలి నీటిలో ఉప్పు శాతం అధికంగా ఉంటే ఫిల్టర్లు పాడయ్యే అవకాశముంది ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి

### రోజుకు రెండు లీటర్లు

రోజుకు ఎనిమిది గ్లాసులు లేదా రెండు లీటర్ల నీటిని త్రాగడం ద్వారా శరీరానికి ఏ ఇబ్బంది ఉండదు 8.8 సూత్రం పాటిస్తే మేలు అంటే గంటకు ఒకసారి గ్లాస్ నీరు త్రాగాలి వేడి తేమతో కూడిన వాతావరణంలో ఎత్తైన ప్రదేశాల్లో నివసించేవారు క్రీడాకారులు గర్భిణీలు బాలింతలు సాధారణ ప్రజల కన్నా అధికంగా మీరు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

# స్వతంత్రత కోల్పోయిన ఎన్నికల సంఘం


### కర్నాటకలో చీటింగ్ ఆధారం తమవద్ద ఉంది
### మీడియాతో విపక్షనేత రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ, **జులై 24,ప్రజావినికిడి:** : రాజ్యాంగబద్ధ సంస్థ అయిన ఈసీ స్వతంత్రంగా తన పని తాను చేయడం లేదని కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనాయకుడు, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. గురువారం పార్లమెంట్ ఆవరణలో రాహుల్ మీడియాతో మాట్లాడుతూ.. కర్ణాటకలోని ఒక నియోజకవర్గంలో ఈసీ చీటింగ్ చేసిందని.. ఇందుకు సంబంధించిన 100 శాతం ఆధారం తమ పార్టీ వద్ద ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. కర్నాటకలో మేం ఒక నియోజకవర్గాన్ని పరిశీలించగా.. వేల సంఖ్యలో అర్హత లేని కొత్త ఓటర్లను ఈసీ జాబితాలో చేర్చినట్లు- గుర్తించామని.. ఇందుకు సంబంధించిన ఆధారం తమ దగ్గర ఉందని ఆరోపించారు. కొన్ని నియోజకవర్గాల్లో కొత్త ఓటర్లు 45, 50, 60, 65, వేల మంది వరకు ఉంటున్నారని అనుమానం వ్యక్తం చేశారు. బీహార్ లో కూడా ఇప్పుడే ఇదే విధమైన మోసానికి ఈసీ పాల్పడుతోందని ఆరోపించారు. ఎన్నికల సంఘానికి ఒక్కటే చెప్పాలనుకుంటున్నానని.. ఈ తప్పుల నుంచి మీరు తప్పించుకోలేరు. ఒకవేళ మేం తప్పించుకుంటా మనుకుంటే అది మీ పొరపాటే. తప్పు చేసిన ఏ ఒక్క అధికారిని వదలిపెట్టమని హెచ్చరించారు రాహుల్ గాంధీ. బీహార్‌లో ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పక్రియ గురించి మీడియా ప్రశ్నించగా పై విధంగా రాహుల్ రియాక్ట్ అయ్యారు. రాహుల్ గాంధీ ఆరోపణలపై ఈసీ రియాక్ట్ అయ్యింది. నిరాధారమైన ఆరోపణలు చేయొద్దని సూచించింది. ఎన్నికల పిటిషన్లపై న్యాయస్థానాల్లో తీర్పు వచ్చే వరకు వేచి చూడాలని చెప్పింది.

# అనిల్ అంబానీ కార్యాలయాల్లో సోదాలు

### ఆర్థిక అవతవకలపై ఫిర్యాదులతో చర్యలు



ముంబయి, **జులై 24,ప్రజావినికిడి:**
మనీలాండరింగ్ కేసుకు సంబంధించి ఢిల్లీ మరియు ముంబయిలోని రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీకి చెందిన సంస్థలపై ఇడి గురువారం దాడులు చేపట్టిందని అధికారులు తెలిపారు. భారీ ఆర్థిక అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ సిబిఐ రెండు ఎఫ్ఐఆర్‌లకు సంబంధించి ఈ సోదాలు జరుగుతున్నాయి. ఆపరేషన్‌లో భాగంగా ఈ కేసుతో సంబంధం ఉన్న 50కి పైగా సంస్థలపై ఇడి అధికారులు దాడులు చేసి రికార్డులను పరిశీలిస్తోంది. 25మందికి పైగా వ్యక్తులను ప్రశ్నిస్తోంది. సుమారు 35 ప్రదేశాల్లో దర్యాప్తు సంస్థ సోదాలు నిర్వహిస్తున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. ప్రణాళికాబద్ధంగా, ముందస్తు ఆలోచనతో రూపొందించిన పథకంతో బ్యాంకులు, వాటాదారులు, పెట్టుబడి దారులు మరియు ప్రభుత్వ సంస్థలను మోసం చేసి ప్రజా ధనాన్ని స్వాహా చేసినట్లు ఇడి ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైన సంగతి తెలిసిందే. రుణాలను సులభతరం చేయడానికి యెస్ బ్యాంక్ లిమిటెడ్ మాజీ ప్రమోటర్లు సహా సీనియర్ బ్యాంక్ అధికారులకు లంచం ఇచ్చినట్లు- తెలిపింది. 2017-2019 మధ్య, యెస్ బ్యాంక్ రిలయన్స్ అనిల్ అంబానీ గ్రూప్ కింద ఉన్న ఆర్ఎఎజిఎ కంపెనీలకు సుమారు రూ.3,000 కోట్ల రుణాలను మంజూరు చేశారని పేర్కొంది. యెస్ బ్యాంక్ ప్రమోటర్లు రుణాలు మంజూరు చేయడానికి ముందు వారి ప్రైవేట్ ఆధీనంలో ఉన్న కంపెనీల్లో చెల్లింపులను తీసుకునేందుకు వీలుగా చట్టవిరుద్ధమైన క్విడ్ ప్రోకో జరిగినట్లు ఇడి స్పష్టం చేసింది.

-------------

# ప్రముఖ నేత్ర వైద్యుడు నాం పెరుమాళ్ కన్నుమూత



మధురై, **జులై 24,ప్రజావినికిడి:** మధురైకి చెందిన అరవింద్ కంటి ఆసుపత్రి చైర్మన్ పి.నాంపెరుమాళ్ సామి(85)గురువారం మరణించారు. 1940 జూలై 9న తేని జిల్లాలోని వ్యవసాయ నేపథ్యం ఉన్న ఒక చిన్న కుగ్రామంలో జన్మించిన ఆయన మధురై మెడికల్ కాలేజీ నుండి ఎంబిబిఎస్ పూర్తి చేసి ఉన్నత విద్యను అభ్యసించడానికి అమెరికాలోని బోస్టన్‌కు వెళ్లారు. ఆయన దేశంలోనే మొట్టమొదటి రెటీనా నిపుణుడు. ఆయన సొంత వెంచర్‌ను ప్రారంభించే ముందు మధురైలోని ఎర్స్కిన్ హాస్పిటల్ (ప్రస్తుతం ప్రభుత్వ రాజాజీ హాస్పిటల్ అని పిలుస్తారు)లో ప్రాక్టీస్ చేశారని ఆయన పెద్ద కుమారుడు ఎన్.వెంకటేష్ ప్రజ్ఞ అన్నారు. డాక్టర్ నాంపెరుమాళ్ సామి నేత్ర వైద్య రంగంలో చేసిన అపారమైన కృషికి 2007లో పద్మశ్రీని అందుకున్నారు. ఆయన తన విశిష్టమైన మరియు సుదీర్ఘ కెరీర్‌లో అనేక అవార్డులను అందుకున్నారు. జూలై 25(శుక్రవారం) తేని జిల్లాలోని అంబసముద్రంలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఆయనకు భార్య నాచియార్, ఇద్దరు కుమారులు వెంకటేష్ ప్రజ్ఞ, విష్ణు ప్రసాద్ ఉన్నారు.

# ముంబయి బాంబు పేలుళ్ల కేసు

### మహారాష్ట్ర హైకోర్టు తీర్పుపై సుప్రీం స్టే





న్యూఢిల్లీ, **జులై 24,ప్రజావినికిడి:** 2006 ముంబయి బాంబు పేలుళ్ల కేసులో 12మంది నిందితులను నిర్దోషులుగా ప్రకటిస్తూ బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు గురువారం స్టే విధించింది. హైకోర్టు తీర్పును ఒక ఉదాహరణగా పరిగణించరాదని జస్టిస్ ఎం.ఎం.సుందరేష్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఈ కేసులోని నిందితులందరికీ నోటీసులసు జారీ చేసింది. అయితే నిందితులను జైలు నుండి విడుదల చేయడాన్ని నిలిపివేయలేదు. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం ఈ పిటిషన్ దాఖలు చేసింది. 2006 జులై 11న ముంబయిలోని ప్రత్యేక లోకల్ ట్రైన్‌లో 11నిమిషాల వ్యవధిలో ఏడు బాంబు పేలుళ్లు జరిగాయి.ఈ ఘటనలో 180మందికి పైగా మరణించారు. ముంబై శివారు వెస్టర్న్ లోకల్ రైళ్లలో జులై 11, 2006న జరిగిన ఏడు పేలుళ్లు భారతదేశ చరిత్రలో అత్యంత ఘోరమైన ఉగ్రవాద దాడుల్లో ఒకటిగా నిలిచాయి. సాయంత్రం రద్దీ సమయంలో జరిగిన ఈ దాడుల్లో 189 మంది ప్రాణాలు కోల్పోగా, 820 మందికి పైగా గాయపడ్డారు. ఈ కేసులో 12 మంది నిందితులను మహారాష్ట్ర యాంటీ ట్రరిజం స్క్వాడ్ అరెస్టు చేసి, స్పెషల్ కోర్టు వారిని దోషులుగా తేల్చింది. ఐదుగురికి మరణశిక్ష, మిగిలిన ఏడుగురికి జీవిత ఖైదు విధించారు. అయితే, బాంబే హైకోర్టు ఇటీవల ఈ తీర్పును రద్దు చేస్తూ, నిందితులందరినీ నిర్దోషులుగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఈ కేసును స్వీకరించి, బాంబే హైకోర్టు తీర్పును స్టే చేసింది. మహారాష్ట్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారు. జస్టిస్ ఎం.ఎం. సుందరేష్, జస్టిస్ ఎన్.కె. సింగ్ బెంచ్ ముందు వాదిస్తూ, నిందితులను తిరిగి అరెస్టు చేయాలని కోరడం లేదని, కానీ బాంబే హైకోర్టు తీర్పులోని కొన్ని పరిశీలనలు మహారాష్ట్ర కంట్రోల్ ఆఫ్ ఆర్గనైజ్డ్ క్రైమ్ యాక్ట్ కింద పెండింగ్‌లో ఉన్న ఇతర కేసులపై ప్రభావం చూపవచ్చని వాదించారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న సుప్రీం కోర్టు, నిందితులను జైలుకు తిరిగి పంపాల్సిన అవసరం లేదని, అయితే హైకోర్టు తీర్పును ఇతర కేసులకు ప్రామాణికంగా పరిగణించరాదని ఆదేశించింది. దీని ప్రకారం, హైకోర్టు తీర్పు ప్రామాణిక విలువను మాత్రమే స్టే చేశారు. జూలై 21న, బాంబే హైకోర్టు జస్టిస్ అనిల్ కిలోర్, జస్టిస్ శ్యామ్ చందక్ బెంచ్, 12 మంది నిందితుల శిక్షను రద్దు చేస్తూ తీర్పు వెలువరించింది. ప్రాసిక్యూషన్ వారిని దోషులుగా నిరూపించడంలో విఫలమైందని కోర్టు తెలిపింది. అంతేకాక, మహారాష్ట్ర ఆఃూ దర్యాప్తు పద్ధతులపై తీవ్ర విమర్శలు చేసింది. నిందితులు కస్టడీలో హింసకు గురయ్యారని, దర్యాప్తు అధికారులు ఫలితాల కోసం ఒత్తిడికి గురిచేశారని హైకోర్టు ప్రస్తావించింది. సుప్రీంకోర్టు ఇప్పుడు ఈ కేసును విచారణకు స్వీకరించడంతో, బాంబే హైకోర్టు సమర్పించిన ఆధారాలు, న్యాయపరమైన తీర్మానాలపై తుది నిర్ణయం ఆధారపడి ఉంటు-ంది. ఈ కేసు భారత న్యాయ వ్యవస్థలో ఉగ్రవాద ఆరోపణలు, దర్యాప్తు పద్ధతులపై మరింత చర్చకు దారితీసే అవకాశం ఉంది.

# క్వాంటం వాలీలో క్యూపిఐఏఐ భాగస్వామ్యం

**అధునాతన 8 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు**

**చంద్రబాబుతో సంస్థ వ్యవస్థాపకుడు నాగేంద్ర నాగరాజన్ సమావేశం**

**అమరావతిలో ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటుకు చంద్రబాబు సూచన**



అమరావతి **జులై 24,ప్రజావినికిడి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమారవతి క్వాంటం వాలీలో క్యూపిఐఏఐ భాగస్వామ్యం కానుంది. నేషనల్ క్వాంటం మిషన్‌లో భాగంగా దేశంలోనే తొలిసారిగా అమరావతిలో ఏర్పాటు- చేస్తున్న క్వాంటం వ్యాలీలో క్యూపీఐఏఐ కూడా భాగస్వామ్యం వహించనుంది. దీనిలో అధునాతన 8 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుకు క్యూపిఐఏఐ సంస్థ ముందుకు వచ్చింది. ఈ క్రమంలో అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా కేంద్రాన్ని ఏర్పాటు- చేయాలని సిఎం అధికారులకు సూచించారు. సిఎం చంద్రబాబుతో క్యూపిఐఎఐ సంస్థ వ్యవస్థాపకుడు నాగేంద్ర నాగరాజన్ సమావేశం అయ్యారు. అమరావతిలో ఏర్పాటు- చేస్తున్న క్వాంటం వ్యాలీ క్యూపిఐఎఐ సంస్థ భాగస్వామ్యం అయ్యారు. విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా కేంద్రాన్ని ఏర్పాటు- చేయాలని, అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు- చేయాలని అధికారులకు సిఎం ఆదేశాలిచ్చారు. అధునాతన 8 క్యూబినేట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుకు క్యూపిఐఎఐ సంస్థ ముందుకొచ్చిందని చంద్రబాబు తెలియజేశారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ సంస్థ వ్యవస్థాపకులు నాగేంద్ర నాగరాజన్‌తో చర్చించారు. ప్రజల ప్రయోజనాల కోసం ఉపకరించే ఆవిష్కరణలు, అలాగే, విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా ఈ కేంద్రాన్ని ఏర్పాటు- చేయాలని సిఎం అన్నారు. దీనితో పాటు- అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు- చేయాలని ముఖ్యమంత్రి క్యూపిఐఏఐను కోరారు. తద్వారా విద్యార్థులు, పరిశోధకులు, స్టార్టప్‌లు క్వాంటం అల్గారిథంలు, అప్లికేషన్‌లను రూపొందించుకునేందుకు అవకాశం ఏర్పడుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వివిధ పంటల సాగులో కచ్చితత్వం, తెగుళ్లకు సంబంధించిన అంశాలను అంచనా వేసేందుకు క్వాంటం కంప్యూటింగ్ ఉపకరించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. అదే సమయంలో వ్యవసాయ ఉత్పత్తి పెరిగేలా సూచనలు, సలహాలను సకాలంలో ఇవ్వటం ద్వారా రైతుల ఆదాయాలను మెరుగుపడేందుకు ఈ సాంకేతికత దోహద పడాలని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రంలో నీటి వనరులను సమర్ధంగా నిర్వహించేందుకు వీలుగా క్వాంటం టెక్నాలజీని వాడాలన్నారు. వ్యాధుల నిర్ధారణ, మెడికల్ లాజిస్టిక్స్ తదితర అంశాల్లోనూ క్వాంటం సిమ్యులేషన్‌ను సమర్ధంగా వినియోగించవచ్చని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. యువతకు నైపుణ్యాలను కల్పించే అంశంలోనూ క్వాంటం టెక్నాలజీ సహకారాన్ని తీసుకునేలా ప్రభుత్వం యోచన చేస్తోంది. క్వాంటం లాంటి ఆధునిక సాంకేతికత ద్వారా సామాన్య ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితుల్ని మెరుగు పర్చేలా ప్రభుత్వం కార్యాచరణ చేస్తోంది. విద్య, పరిశోధన, ఇన్నోవేషన్ రంగాల్లో డీప్ -టె-క్ ద్వారా సమాజానికి విస్తృత ప్రయోజనాలు కల్పించటమే లక్ష్యంగా క్యూపిఐఏఐ, నేషనల్ క్వాంటం మిషన్, అమరావతి క్వాంటం వ్యాలీ పనిచేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# సాగర్ కుడికాల్వ నుంచి ఎపికి నీరు విడుదల

### అనుమతులు లేకుండా నీటి విడుదలపై అభ్యంతరం -కెఆర్ఎంబికి ఫిర్యాదు చేసిన తెలంగాణ



హైదరాబాద్, **జులై 24,ప్రజావినికిడి:**
శ్రీశైలం జలాశయం నిండక ముందే వచ్చిన వరదను వచ్చినట్టే నీటిని తరలించుకుపోతున్న ఏపీ దృష్టి ఇప్పుడు నాగార్జున సాగర్ పై పడిందని, కేఆర్ఎంబీ అనుమతి లేకుండా తాగు అవసరాల పేరుతో సాగర్ కుడి కాలువకు నీటిని విడుదల చేసుకున్నారు. దీనిపై తెలంగాణ కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేసింది. 2023 నవంబర్ 30న ఎన్నికల కౌంటింగ్ సమయంలో ఏపి అధికారులు పోలీస్ బలగాలతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పై దౌర్జన్యంగా ప్రవేశించి ఏపీ వైపు నుంచి 13 గేట్లు- తమ ఆధీనంలోకి తీసుకున్నారు. దీంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్వాణ పై తెలుగు రాష్ట్రాల మధ్య వివాద రగిలింది. సాగర్ ప్రాజెక్టు సమస్యను పరిష్కరించేందుకు కేఆర్ఎంబి కృష్ణా రివర్ యాజమాన్యం బోర్డు రంగంలోకి దిగింది. నీటి వాటాల వాడకంపై తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాన్ని సద్దుమణిగేలా నీటి ఇరు రాష్ట్రాలకు నీటి వాటాలు కేటాయింపు నిర్వహించారు. దీంతోపాటు- ప్రాజెక్టు నిర్వహణ విషయంలో సైతం ప్రాజెక్టు 26 గేట్లలో తెలంగాణ వైపున్న13 గేట్లను తెలంగాణ అధికారులు ఏపీ వైపు ఉన్న 13 గేట్ల నిర్వహణ ఆయా రాష్ట్రాల అధికారులే మైం-టైన్ చేసేలా కేఆర్ ఎంబీ ఆదేశాలను జారీ చేసింది. అప్పటినుంచి భద్రత విషయంలో కేంద్ర సీఆర్పిఎఫ్ బలగాలు నాగార్జున సాగర్ ప్రాజెక్టును పూర్తిస్థాయిలో తమ ఆధీనంలోకి తీసుకున్నారు. సుమారు 18 నెలల పాటు- ఇటు- తెలంగాణ అటు- ఏపీ వైపు భద్రత బలగాలు డ్యాం పై విధులు నిర్వహించారు. సాగర్ ప్రాజెక్టు పై నెలకొన్న ప్రాజెక్టు నిర్వహణ, భద్రత, నీటి వాటాల పంపకం, మరమ్మతుల వంటి విషయంలో కేఆర్ ఎంబీ తీసుకుని నిర్ణయాలకు ఆదేశాలకు ఇరు రాష్ట్రాలు కట్టుబడి పని చేస్తున్నాయి. కానీ తాజాగానిన్న ఏపీ అధికారులు కేఆర్ ఎంబీ నిబంధనలను ఉల్లంఘించి నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి కుడికాలువకు అక్రమంగా నీటిని వదిలారు. దీంతో మరోసారి తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదం రేకెత్తింది. సాగర్ కుడి కాల్వకు అక్రమ నీటి తరలింపును వెంటనే ఆపాలని కోరుతూ తెలంగాణ ఇరిగేషన్ అధికారులు కృష్ణా రివర్ బోర్డు కు ఫిర్యాదు చేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# సెప్టెంబర్‌లో ఆసియా కప్!

**● దుబాయ్‌లో నిర్వహించేందుకు ప్లాన్**




క్రికెట్ ఫ్యాన్స్‌కు గుడ్‌న్యూస్. 2025 ఆసియా కప్‌పై ఓ స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది. ఈ టోర్నీ నిర్వహణపై కొంత కాలంగా గందరగోళం నెలకొనగా గురువారం సస్పెన్స్ వీడింది. తాజాగా జరిగిన ఆసియా క్రికెట్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ మీటింగ్‌లో బీసీసీఐ పెద్దలు ఆన్‌లైన్‌లో పాల్గొన్నారు. అయితే వచ్చే ఏడాది టీ20 వరల్డ్‌కప్‌ను దృష్టిలో ఉంచుకొని ఈ టోర్నీని నిర్వహించాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. ఈ టోర్నీకి సంబంధించిన ఆతిథ్య హక్కులు బీసీసీఐ వద్దే ఉన్నాయి. అయినప్పటికీ పలు కారణాల వల్ల తటస్థంగా దుబాయ్ వేదికగా సెప్టెంబర్‌లో ఈ టోర్నీని నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే దీనిపై అధికారికంగా ప్రకటన వచ్చే ఛాన్స్ ఉన్నట్లు బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా వెల్లడించారు. ఇటీవల పాకిస్థాన్‌తో ఉద్రిక్తతల కారణంగా ఈ టోర్నీపై సందిగ్ధం నెలకొంది. అసలు టోర్నీ ఉంటుందా అనే రేంజ్‌లో కాంట్రవర్సీ అయ్యింది. దాదాపు భారత్ ఈ టోర్నీలో పాల్గొనదని వార్తలు వచ్చాయి. పాకిస్థాన్‌తో ఏ టోర్నీలోనైనా అసలు మ్యాచ్ ఆడడం అసాధ్యం అని ప్రచారం సాగింది. అయితే అవన్నీ అవాస్తవమని బీసీసీఐ మెంబక్ ఈ ప్రచారాన్ని కొట్టి పడేశారు. తాజాగా ఆసియా కప్‌పై క్లారిటీ వచ్చేసింది. టోర్నీ టీ20 ఫార్మాట్లో జరగనుంది. అంతేకాకుండా ఈ టోర్నీ భారత్- పాకిస్థాన్ మధ్య కూడా మ్యాచ్ ఉండనున్నట్లు ఆసియా క్రికెట్ కౌన్సిల్ మెంబర్ ఒకరు చెప్పారు. దీంతో క్రికెట్ ఫ్యాన్స్‌లో జోష్ వచ్చేసింది. సెప్టెంబర్ రెండో వారంలో ఈ టోర్నీ ప్రారంభం కానున్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే త్వరలోనే ఈ టోర్నీ తేదీలను అధికారికంగా ప్రకటించే ఛాన్స్ ఉంది. కాగా, భారత్ డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోగి దిగనుంది. ఈ సారి టోర్నీ టీ20 ఫార్మాట్లో జరగనుంది. భారత్ డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోగి దిగనుంది. షెడ్యూల్ ప్రకారం ఈ టోర్నీలో భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్, హాంకాంగ్, ఒమన్ జట్లు పాల్గొంటాయి. 8 జట్లను రెండు గ్రూపులుగా విభజించి మ్యాచ్‌లు నిర్వహించే ఛాన్స్ ఉంది. భారీ ఆదాయం తెచ్చే మ్యాచ్‌లు : భారత్- పాకిస్థాన్ మ్యాచ్‌లు ప్రపంచ క్రికెట్‌లో అత్యధిక ఆదాయాన్ని ఇచ్చే పోటీలు. లాంటి గవర్నింగ్ బాడీలకు ఈ మ్యాచ్‌లు చాలా కీలకం. భారత్‌కు ఆర్థికంగా పెద్దగా ప్రభావం లేకపోయినా, ఇతర బోర్డులకు మాత్రం ఇవి ప్రధాన ఆదాయ వనరులు. అందుకే గ్లోబల్ ఈవెంట్లలో భారత్- పాక్ పోటీలు నిర్వహించడానికే బోర్డులు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాయి.



# వీడ్కోలు మ్యాచ్‌లో గర్జించిన ఆండ్రీ రస్సెల్

వెస్టిండీస్ దిగ్గజ ఆల్ రౌండర్ ఆండ్రీ రస్సెల్ తన చివరి అంతర్జాతీయ మ్యాచ్‌లో కూడా బ్యాట్ విధ్వంసం సృష్టించింది. తన కెరీర్‌లో ఎన్నో తుఫాన్ ఇన్నింగ్స్‌లు ఆడిన రస్సెల్, ఆస్ట్రేలియాతో జరిగిన ఈ మ్యాచ్‌లో కంగారూ బౌలర్లను ఉతికారేశాడు. డేంజరస్ బ్యాటింగ్‌కు పేరుగాంచిన రస్సెల్.. తన పవర్ హిట్టింగ్‌ను మరోసారి ప్రదర్శించి సిక్సర్లు బాదేశాడు. అయితే, రస్సెల్ విజయంతో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకలేకపోయాడు. ఎందుకంటే ఆస్ట్రేలియా వెస్టిండీస్‌తో జరిగిన ఈ రెండవ టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ను 8 వికెట్ల తేడాతో గెలుచుకుని సిరీస్‌లో 2-0 ఆధిక్యంలో ఉంది. ఆస్ట్రేలియాతో జరుగుతున్న టీ20 సిరీస్‌లో రెండో మ్యాచ్ తన అంతర్జాతీయ కెరీర్‌లో చివరి మ్యాచ్ అని ఆండ్రీ రస్సెల్ ఇప్పటికే ప్రకటించాడు. ఈ మ్యాచ్‌లో, వెస్టిండీస్ జట్టులో సగం మంది 98 పరుగుల వద్ద పెవిలియన్‌కు తిరిగి వచ్చినప్పుడు రస్సెల్ క్రీజులోకి వచ్చాడు. రస్సెల్ వచ్చిన వెంటనే, అతను తన బలాన్ని ప్రదర్శించి ఫోర్లు, సిక్సర్లు కొట్టడం ప్రారంభించాడు. అయితే, సెంచరీ వైపు వేగంగా కదులుతున్న రస్సెల్ నాథన్ ఎల్లిస్ ఉచ్చులో చిక్కుకుని అవుట్ అయ్యాడు. రస్సెల్ 15 బంతుల్లో 36 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో నాలుగు సిక్సర్లు, రెండు ఫోర్లు ఉన్నాయి. వెస్టిండీస్ జమైకాలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 8 వికెట్ల తేడాతో గెలిచింది. టాస్ ఓడిన తర్వాత, ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 8 వికెట్ల నష్టానికి 172 పరుగులు చేసింది. దీనికి ప్రతిస్పందనగా, ఆస్ట్రేలియా జట్టు దూకుడుగా బ్యాటింగ్ చేసి కేవలం 15.2 ఓవర్లలోనే విజయం సాధించింది. ఆ జట్టు గ్లెన్ మాక్స్‌వెల్ (12), కెప్టెన్ మిచెల్ మార్ష్ (21) వికెట్లను 42 పరుగులకే కోల్పోయింది. ఆ తర్వాత, జోష్ ఇంగ్లిస్ (33 బంతుల్లో 5 సిక్సర్లు, 7 ఫోర్లతో 78 పరుగులు), కామెరాన్ గ్రీన్ (32 బంతుల్లో 56 పరుగులు)తో కలిసి మూడో వికెట్‌కు 131 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నెలకొల్పి ఆస్ట్రేలియాకు 28 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని అందించారు. తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడిన రస్సెల్‌కు మ్యాచ్ ప్రారంభానికి ముందు అతని సహచరులు మరియు , ఆస్ట్రేలియా ఆటగాళ్లు 'గార్డ్ ఆఫ్ హానర్' ఇచ్చారు. వెస్టిండీస్ క్రికెట్ బోర్డు తన అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్‌లో ఈ వీడియోను కూడా పోస్ట్ చేసింది. దీంతో పాటు గిటార్ తీగలతో కూడిన బ్యాట్‌ను బహుమతిగా ఇచ్చారు. అభిమానులు, జట్టు సభ్యులు, సహోద్యోగుల గౌరవం, ప్రేమకు రస్సెల్ తన కృతజ్ఞతలు తెలిపారు.

# పంత్‌కు 6 వారాల రెస్ట్..

**● పంత్ స్థానంలో ఇషాన్‌కు చోటు!**

ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్ ఆడుతున్న భారత్‌ను గాయాల బెడద వెంటాడుతోంది. ఇప్పటికే ఆల్‌రౌండర్ నితీశ్‌కుమార్‌రెడ్డి గాయం కారణంగా సిరీస్ మొత్తానికి దూరంకాగా పంత్ కూడా అదే జాబితాలో చేరాడు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న నాలుగో టెస్ట్ తొలిరోజు వోక్స్ వేసిన ఫుల్ లెంగ్త్ బంతిని రివర్స్ స్వీప్ ఆడేందుకు విఫలయత్నం చేసి పంత్ గాయపడ్డాడు. బ్యాట్‌కు తగిలిన తర్వాత బంతి కుడి పాదానికి బలంగా తాకడంతో గాయమైంది. పాదం బాగా వాయడంతోపాటు రక్తస్రావం కూడా జరిగింది. దీంతో పంత్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. నడవలేని పరిస్థితుల్లో గోల్ఫ్‌కార్ట్‌లో పెవిలియన్‌కు తరలించారు. పంత్ 6 వారాలపాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించినట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఈ టెస్టు సిరీస్‌లో పంత్ స్థానాన్ని ఇషాన్ కిషన్‌తో భర్తీ చేసే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నాయి. బంతి పంత్ కాలుకు బలంగా తాకడంతో కాలు వాపు రావడంతోపాటు రక్త స్రావం కూడా జరిగింది. వెంటనే ఫిజియోలు మైదానంలోకి వచ్చి పంత్ గాయాన్ని పరిశీలించారు. తీవ్రత పెద్దది కావడంతో అతడిని గోల్ఫ్ కార్ట్‌లో పెవిలియన్‌కు తరలించారు. దీంతో పంత్ ఇన్నింగ్స్ మధ్యలోనే రిటైర్ హర్ట్‌గా వెనుదిరగాల్సి వచ్చింది. పంత్ క్రీజును వీడిన సమయంలో 48 బంతుల్లో 37 పరుగులు చేశాడు. పంత్ గాయం టీమ్‌ఇండియాకు పెద్ద ఎదురు దెబ్బగా మారనుంది. అతడు బ్యాటింగ్‌కు రాకపోతే భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 9 వికెట్లతోనే ఆడాల్సి ఉంది. ఇది జట్టుపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ కీలక వ్యాఖ్యలు చేసింది. జట్టుకు అవసరమైతే పంత్ బ్యాటింగ్‌కు దిగుతాడని బీసీసీఐ తాజాగా పేర్కొంది. ఇక బ్యాటింగ్ తర్వాత పంత్ డగౌట్‌కే పరిమితం అవుతాడు. అతడి స్థానంలో ధ్రువ్ జురెల్ వికెట్ కీపింగ్ కొనసాగిస్తాడు. ఈ మ్యాచ్‌లో పంత్‌కు తాను రివర్స్ స్వీప్ షాట్ ప్రయత్నించినప్పుడే గాయపడ్డాడు. దీనిపై ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ రికీ పాంటింగ్ స్పందించాడు. అతడికి సీరియస్ ఇంజ్యూరీ కాకుంటే బాగుండు అని కోరాడు. కాలు క్రాక్ రావడం లేదా విరగడం వంటిది జరగకూడదని ఆశించాడు. అదే క్రమంలో పంత్ ఈ విధంగా ఇంకెప్పుడు రివర్స్ స్వీప్ ఆడవద్దని అన్నాడు. ఒకవేళ పంత్ దూరమైతే భారత్‌కు పెద్ద దెబ్బ పడినట్లే అని పాంటింగ్ పేర్కొన్నాడు.



# అరంగేట్రం కోసం అభిమన్యు ఈశ్వరన్ ఎదురుచూపులు

భారత క్రికెట్‌లో ప్రతిభకు కొదవ లేదు. ప్రతి సంవత్సరం, దేశంలోని ప్రతి మూల నుంచి వర్ధమాన తారలు రంజీ ట్రోఫీ, దులీప్ ట్రోఫీ, ఇరానీ కప్, ఇండియా ఏ వంటి వేదికలపై తమను తాము నిరూపించుకుంటున్నారు. కానీ, జాతీయ జట్టులో స్థానం సంపాదించే విషయానికి వస్తే, చాలా మంది ఆటగాళ్ల కృషి, సెలెక్టర్ల టేబుల్‌కు చేరే సమయానికి వృధా అవుతుంది. దీని కారణంగా, వారు జట్టులో తమ స్థానం కోసం చాలా కాలం వేచి ఉండాల్సి వస్తుంది. కానీ ఈలోగా, జట్టులో భాగమైన తర్వాత కూడా భారత్ తరపున ఆడలేకపోతున్న కొంతమంది ఆటగాళ్ళు ఉన్నారు. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ చాలా కాలంగా విస్మరిస్తున్న టీం ఇండియా క్రికెటర్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. 37 సెంచరీలు, 12000 కంటే ఎక్కువ పరుగులు చేసినప్పటికీ, అతను ఇంకా అరంగేట్రం చేయలేకపోతున్నాడు. భారత క్రికెట్ కారిడార్లలో ప్రతిభ పుష్కలంగా ఉంది. దేశీయ క్రికెట్‌లో, బౌలర్లు, బ్యాటర్లు అద్భుతంగా రాణిస్తున్నారు. సెలెక్టర్ల దృష్టిని అలాగే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్నారు. కానీ, ఈ ఆటగాళ్లలో కొంతమంది మాత్రమే టీమ్ ఇండియాలో చోటు సంపాదించడంలో విజయం సాధిస్తున్నారు. కానీ ఈలోగా, జట్టులోకి



వచ్చినప్పటికీ, అరంగేట్రం చేసే అవకాశం లభించని చాలా మంది ఆటగాళ్ళు కూడా వెలుగులోకి వస్తున్నారు. స్టార్ బ్యాట్స్‌మన్ అభిమన్యు ఈశ్వరన్ విషయంలో కూడా ఇప్పుడు ఇలాంటిదే జరుగుతోంది. 29 ఏళ్ల ఈ ఆటగాడు ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో బాగా రాణించడం ద్వారా తన బ్యాటింగ్ నైపుణ్యాన్ని నిరూపించుకున్నాడు. అయినప్పటికీ, అతను ఇంకా టీం ఇండియా తరపున అరంగేట్రం చేయలేదు. 2013లో తన క్రికెట్ కెరీర్‌ను ప్రారంభించిన అభిమన్యు ఈశ్వరన్‌కు టీమ్ ఇండియాలో చాలాసార్లు అవకాశం లభించింది. కానీ, ప్రతిసారీ అతను ప్లేయింగ్ ఎలెవెన్‌లో చోటు దక్కించుకోలేకపోయాడు. ప్రస్తుతం, అతను ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం భారత జట్టుతో ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్నాడు. అక్కడ అతను బెంచ్‌లోనే కనిపిస్తున్నాడు. దీని కారణంగా, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, జట్టు మేనేజ్‌మెంట్ నిర్ణయాలపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అభిమన్యు ఈశ్వరన్ బెంగాల్ తరపున 103 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడి 177 ఇన్నింగ్స్‌ల్లో 48.70 సగటుతో 7841 పరుగులు చేశాడు. ఇందులో 27 సెంచరీలు ఉన్నాయి. 89 లిస్ట్ ఏ మ్యాచ్‌ల్లో, అతను 9 సెంచరీలతో 3857 పరుగులు చేశాడు. 34 టి20 మ్యాచ్‌ల్లో 976 పరుగులు చేశాడు. ఈ విధంగా, అతను తన దేశీయ క్రికెట్ కెరీర్‌లో 12000 కంటే ఎక్కువ పరుగులు పూర్తి చేశాడు. అభిమన్యు ఈశ్వరన్ వయసు ప్రస్తుతం 29 సంవత్సరాలు, అంటే అతని టెస్ట్ కెరీర్‌కు ఇంకా 4-5 సంవత్సరాలు మిగిలి ఉన్నాయని గమనించాలి. యశస్వి జైస్వాల్, శుభ్‌మాన్ గిల్, సాయి సుదర్శన్ వంటి యువ బ్యాటర్లు దూకుడు శైలితో సెలెక్టర్లను ఆకట్టుకున్నారు. ఇది కాకుండా, కేఎల్ రాహుల్, రిషబ్ పంత్ వంటి అనుభవజ్ఞులైన బ్యాటర్లు కూడా జట్టులో ఉన్నారు. ఈ ఆటగాళ్ల ఉనికి అభిమన్యు ఈశ్వరన్ జట్టులో చోటు సంపాదించడం అంత సులభం కావడ ం లేదు. ఇటువంటి పరిస్థితిలో, అతను అరంగేట్రం చేయకుండానే రిటైర్మెంట్ ప్రకటించాల్సి రావొచ్చు.

# చరిత్ర సృష్టించిన 19 ఏళ్ల దివ్య దేశ్‌ముఖ్


భారత యువ చెస్ క్రీడాకారిణి దివ్య దేశ్‌ముఖ్ ఫిడే మహిళల ప్రపంచ కప్ ఫైనల్‌కు చేరుకుని చరిత్ర సృష్టించింది. ఆమె సెమీఫైనల్ మ్యాచ్‌లో మాజీ ప్రపంచ ఛాంపియన్ తాన్ ఝోంగీని 1.5-0.5 తేడాతో ఓడించింది. ఈ టోర్నమెంట్ చరిత్రలో ఫైనల్‌కు చేరిన మొదటి భారతీయ మహిళగా దివ్య దేశ్‌ముఖ్ చరిత్ర సృష్టించింది. ఈ విజయంతో ఆమె తన మొదటి గ్రాండ్ మాస్టర్ నార్మ్‌ను కూడా సాధించింది. 19 ఏళ్ల దివ్య తెల్లపావులతో అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. దీంతో పాటు ఆమె 2026 మహిళల క్యాండిడేట్స్ చెస్ టోర్నమెంట్‌లో తన స్థానాన్ని ఖాయం చేసుకుంది. ప్రపంచ నంబర్ 18 అయిన దివ్య మొదటి సెమీఫైనల్‌లో నల్లపావులతో ఆడి డ్రా చేసుకుంది. రెండో గేమ్‌లో ఆమెకు తెల్లపావులతో ఆడటం ప్రయోజనకరంగా మారింది. ఆమె మిడ్ గేమ్‌లో తాన్ ఝోంగీ చేసిన తప్పులను సొమ్ముగా మార్చుకుంది. దివ్య తన నైపుణ్యాన్ని విజయంగా మార్చుకుంది. ఈ గెలుపు భారత మహిళా చెస్‌కు గొప్ప విజయం. ఇదిలా ఉండగా.. గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి రెండో సెమీఫైనల్ చైనాకు చెందిన లీ టింగీతో డ్రా అయింది. ఇప్పుడు ఆమె టై-బ్రేక్ ఆడవలసి ఉంటుంది. హంపికి తెల్లపావులు ఉన్నప్పటికీ, ఆమె లీ టింగ్జీ బలమైన రక్షణను ఛేదించలేకపోయింది. ఇప్పుడు ఈ ఇద్దరు క్రీడాకారిణులు గురువారం రాపిడ్, బ్లిట్జ్ టై-బ్రేక్ గేమ్స్ ఆడతారు. దీని ద్వారా ఫైనల్‌లో రెండో స్థానం ఎవరికి లభిస్తుందో తెలుస్తుంది. ఈ టోర్నమెంట్ సెమీఫైనల్స్‌లో ఇద్దరు భారతీయ క్రీడాకారిణులు ఉన్నారు. దివ్య దేశ్‌ముఖ్ ఫైనల్‌కు చేరుకునే క్రమంలో అనేక గొప్ప క్రీడాకారిణులు ఓడించింది. దివ్య నిర్భయంగా, దూకుడుగా చెస్ ఆడింది. తాన్ ఝోంగీ తన బలమైన ఆటతీరుకు ప్రసిద్ధి చెందింది. దివ్య ఆమెను ఓడించి మహిళా చెస్‌లో తాను ఒక కొత్త స్టార్ అని నిరూపించుకుంది.



# మళ్లీ ఎప్పుడూ ఇలాంటి రిస్కీ షాట్స్ ఆడకు

**- పంత్‌కు రికీ పాంటింగ్ విలువైన సలహా**

ఇంగ్లండ్‌తో నాలుగో టెస్ట్‌లో రివర్స్ స్వీప్ షాట్ ఆడబోయి తీవ్రంగా గాయపడిన టీమిండియా స్టార్ వికెట్ కీపర్ రిషభ్ పంత్‌కు ఆస్ట్రేలియా దిగ్గజ బ్యాటర్ రికీ పాంటింగ్ విలువైన సలహా ఇచ్చాడు. మళ్లీ ఎప్పుడూ ఇలాంటి రిస్కీ షాట్స్ ఆడవద్దని సూచించాడు. మాంచెస్టర్ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో పంత్ తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో రిషభ్ పంత్ రివర్స్ స్వీప్ ఆడే ప్రయత్నం చేయగా.. బంతి నేరుగా అతని కుడి పాదానికి బలంగా తాకింది. దాంతో తీవ్ర గాయమై రక్త స్రావమైంది. రిషభ్ పంత్ గాయంపై స్పందించిన రికీ పాంటింగ్.. ఫ్రాక్చర్ కావద్దని కోరుకున్నాడు. పంత్ దూరమైతే టీమిండియా తీరని నష్టమని చెప్పాడు. 'నేల మీద పాదం పెట్టేందుకు రిషభ్ పంత్ అల్లాడిపోయాడు. గోల్ఫ్ కార్ట్ వచ్చేవరకూ దాదాపు ఆరు నిమిషాల పాటు చాలా ఇబ్బందిపడ్డాడు. బంతి తగిలిన వెంటనే అతని పాదం వాచిపోయింది. ఈ వాపే ఆందోళనకు గురిచేస్తోంది. పాదం ఎముక ఏమైనా విరిగిందా అనే సందేహం కలుగుతోంది. విరగడం లేదా ఫ్రాక్చర్ అయితే మాత్రం పంత్ ఈ మ్యాచ్‌కు దూరమైనట్లే. అలాకాకుండా ఉంటే మాత్రం పంత్‌ను వైద్య సిబ్బంది బ్యాటింగ్‌కు రెడీ చేస్తోంది. మళ్లీ ఎప్పుడూ ఇలాంటి రిస్కీ రివర్స్ స్వీప్ షాట్లను పంత్ ఆడడని ఆశిస్తున్నా. మ్యాచ్ పరిస్థితిని గమనిస్తే శార్దూల్ ఠాకూర్ మెరుగ్గానే బ్యాటింగ్ చేశాడు. కానీ పంత్ ఆడిన విధానం.. అతను తీసుకొచ్చే జోష్ టీమిండియాకు చాలా అవసరం. పంత్ క్రీజులో ఉంటే ప్రత్యర్థి ఆటగాళ్లపై ఒత్తిడి ఉంటుంది. భారత అభిమానులంతా పంత్ గాయం తీవ్రమైంది కాకూడదని కోరుకోవాలి. అతను దూరమైతే టీమిండియాకు తీవ్ర నష్టం జరుగుతుంది.'అని రికీ పాంటింగ్ చెప్పుకొచ్చాడు. అయితే స్కానింగ్‌లో రిషభ్ పంత్ కుడి కాలి చిటికెన వేలుకు ఫ్రాక్చర్ అయినట్లు తేలింది. దాంతో వైద్యులు అతనికి 6 వారాలా విశ్రాంతి తీసుకోవాలని చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే పంత్ గాయంపై బీసీసీఐ ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.



# పవన్ వీరవిహారం హరిహరవీరమల్లు




## ఆకట్టుకున్న పవన్ నటన

పవన్‌కల్యాణ్ సినిమా అంటే అభిమానులకే కాదు, బాక్సాఫీస్‌కూ అదో పెద్ద పండగే.సుదీర్ఘ విరామం తర్వాత పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా 'హరి హర వీరమల్లు' విడుదలయ్యింది. పవన్ కెరీర్‌లో నటిస్తున్న తొలి పీరియాడిక్ మూవీ కావడం, ఏపీ డిప్యూటీ– సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. పైగా పవన్ స్వయంగా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనడంతో ఆ అంచనాలు పెరిగాయి. 16వ శతాబ్దంలో మొదలయ్యే కథ ఇది. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు దిల్లీ పీఠంపై కూర్చొని ఎన్నెన్నో దురాగతాలకి పాల్పడుతూ పాలన కొనసాగిస్తుంటాడు. మత మార్పిడి కోసం దేశ ప్రజలని బలవంతం చేస్తుంటాడు. అందుకు ఒప్పుకోకుండా హిందువులుగానే జీవించేవాళ్ల నుంచి జిజియా పన్ను వసూలు చేస్తుంటాడు. మరోపక్క ప్రజలు ఆకలితో అలమటిస్తున్నా, వాళ్లని పట్టించు కోకుండా దేశ సంపదని తెల్లదొరలు దోచుకెళ్తుంటారు. వాళ్లకు అనుకూలంగా కొద్దిమంది రాజులు, వాళ్ల అనుచరులు పనిచేస్తూ ఉంటారు. వాళ్లందరికీ వీర మల్లు (పవన్ కల్యాణ్) అంటే హడల్. పెద్దవాళ్ల దగ్గరున్న సంపదని దోపిడీ చేసి పేదలకి పంచిపెడుతుంటాడు. బందరు నుంచి హైదరాబాద్ నవాబ్ కుతుబ్ షాహీ దగ్గరకు తీసుకెళుతున్న వజ్రాలపై కన్నేస్తాడు వీరమల్లు. తన బలగంతో చార్మినార్ వరకూ వచ్చి మరీ వజ్రాల్ని కాజేస్తాడు. అతని వీరత్వం గురించి తెలుసుకున్న కుతుబ్ షాహీ దిల్లీలో ఔరంగజేబు సింహాసనం పై ఉన్న కోహినూర్ వజ్రాన్ని తీసుకొచ్చే బాధ్యతని అతడికి అప్పజెబుతాడు. ఏ కారణాలతో అందుకు వీరమల్లు ఒప్పుకున్నాడు?హైదరాబాద్ నుంచి దిల్లీకి వెళ్లే క్రమంలో ఆయనకి ఎదురైన పరిస్థితులు ఎలాంటివి అన్నదే సినిమా కథ. మొత్తంగా ఈ మూవీలో పవన్ వీరవిహారం చేశాడనే చెప్పాలి. ఈ కథలో పంచమి (నిధి అగర్వాల్) ఎవరు ఆమెకీ వీరమల్లుకూ సంబంధం ఏమిటి.శత్రుదుర్భేధ్యమైన ఔరంగజేబు సామ్రాజ్యంలోకి వీరమల్లు ఎలా వెళ్లాడనేది చిత్ర కథ. చారిత్రాత్మక నేపథ్యం కారణంగా ఈ కథకి అలాంటి ఇబ్బందేమీ కలగలేదు. ఇప్పుడు ఎక్కువగా మాట్లాడుకుంటున్న సనాతన ధర్మం నేపథ్యాన్ని ఇందులో బలంగా స్పృశించారు. రాబిన్‌హుడ్ తరహా కథానాయకుడి పాత్రతోనూ, అభిమానుల్లో పూనకాలు తెప్పించే ఎలివేషన్స్‌తోనూ... ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయ్యే స్వధర్మం నేపథ్యంతోనూ తెరకెక్కడం ఈ సినిమాకి కలిసొచ్చాయి. కథానాయకుడు కోహినూర్ కోసం దిల్లీకి వెళ్లే క్రమంలో ఎదురయ్యే పరిస్థితులే ఇందులో కీలకం. వీరమల్లు పాత్రకు పవన్ జీవం పోశాడనే చెప్పాలి. ప్రథమార్ధంలో యాక్షన్ సీక్వెన్స్, పాటలు సినిమాకి ప్రధాన ఆకర్షణ. ముఖ్యంగా పోర్ట్‌లో ఫైట్, అందులో ఎలివేషన్స్ అభిమానులని మరింతగా అలరిస్తాయి. ఆ తర్వాత మల్లయోధులతో, కొనసాగింపుగా చార్మినార్ దగ్గర సాగే పోరాట సన్నివేశాలతోనూ, 'కొల్లగొట్టినాదిరో' పాటతోనూ ఫస్ట్ హాఫ్ సినిమా అంచనాలకి దీటు–గానే సాగుతుంది. విరామానికి ముందు కుతుబ్ షాహీ కోటలోని సన్నివేశాలు మరింతగా అలరించడంతోపాటు–, ద్వితీయార్ధంపై మరింతగా ఆసక్తిని రేకెత్తిస్తాయి. హరి హర వీర మల్లు పాత్రలో ఒదిగిపోయారు. వీరమల్లుగా ఆయన కనిపించిన విధానం, అందులో చూపించిన హీరోయిజం, ఆయన చేసిన యాక్షన్ సన్నివేశాలు సినిమాకి ప్రాణం పోశాయి. సుదీర్ఘకాలంపాటు– సినిమా సాగినా లుక్ పరంగా ఏమాత్రం వ్యత్యాసం కనిపించలేదు. క్రూరమృగాల నేపథ్యంలో వచ్చే సన్నివేశాల్లోనూ, సనాతన ధర్మం ఇతివృత్తంగా సాగే సన్నివేశాల్లో ఆయన భావజాలమే కనిపిస్తుంది. నిధి అగర్వాల్ పంచమి పాత్రలో ఆకట్టుకుంటుంది. కొల్లగొట్టినాదిరో, తార తార పాటల్లో మరింత అందంగా కనిపించింది. ఆమె లుక్‌లో కూడా తేడాలేమీ కనిపించలేదు. ఔరంగజేబు పాత్రలో బాబీ దేవోల్ కనిపించిన తీరు ఆకట్టుకుంటుంది. అయితే ప్రథమార్ధంలో కనిపించినంత బలంగా ద్వితీయార్ధంలో ఆ పాత్రని చూపించలేకపోయారు. దివంగత నటుడు కోట శ్రీనివాసరావు చిన్న పాత్రలో మెరుస్తారు. మురళీశర్మ, సచిన్ ఖేడ్కర్, సత్యరాజ్ తదితరులు అలవా–టైన పాత్రల్లో కనిపిస్తారు. సునీల్, నాజర్, సుబ్బరాజు, అయ్యప్ప శర్మ, కబీర్ దుహాన్ సింగ్ తదితరులు పవన్‌కల్యాణ్ జట్టుగా కనిపిస్తారు. అనసూయ, పూజిత పొన్నాడ ఓ పాటలో సందడి చేస్తారు. సాంకేతిక విభాగాల్లో కీరవాణి సంగీతం ప్రధానం. నేపథ్య సంగీతంతో సినిమాకి ప్రాణం పోశారు. సంగీతంతోనే హీరోయిజాన్ని పతాక స్థాయిలో నిలబెట్టారు. 'జనం మెచ్చే సైనికుడు అవుతాడు... జనసైనికుడు అవుతాడు', 'పాలించేవారి పాదాలే కాదు, తల కూడా కనిపించాలి' అంటూ పవన్ రాజకీయ జీవితం, ఆయన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించేలా ఇందులో మాటలు రాశారు సాయిమాధవ్ బుర్రా అండ్ కో. మొత్తంగా పవన్ అభిమానులు కోరుకున్న విధంగా చిత్రం ఉందనడంలో సందేహం లేదు.

# చిన్న సినిమా సైయారా ...పెద్ద విజయం




బాలీవుడ్‌లో చిన్న సినిమాగా విడుదలై రికార్డులు సృష్టిస్తుంది సైయారా చిత్రం. ప్రేక్షకుల అంచనాలకు మించి ఈ చిత్రం వారం రోజుల్లోనే ఏకంగా రూ.150 కోట్ల భారీ వసూళ్లను రాబట్టి బాక్సాఫీస్ వద్ద సంచలనం క్రియేట్ చేస్తుంది. సాధారణంగా భారీ బడ్జెట్‌తో, పెద్ద స్టార్లతో తెరకెక్కే చిత్రాలు మాత్రమే ఈ స్థాయిలో వసూళ్లను సాధిస్తుంటాయి. అయితే, 'సైయారా' చిత్రం కంటెంట్ బలంగా ఉంటే చిన్న చిత్రాలు కూడా పెద్ద విజయాలను నమోదు చేయగలవని మరోసారి నిరూపించింది. ఆషికి 2, ఎక్ విలన్, ఆవరాపన్, వంటి చిత్రాలతో బ్లాక్ బస్టర్‌లు అందుకున్న దర్శకుడు మోహిత్ సూరి ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. ఈ చిత్రంతో ఆహాన్ పాండే, అనిత్ పడ్డా బాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చారు. లవ్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం ఎటు–వంటి మౌత్‌టాక్ లేకుండా బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. తొలిరోజే రూ.21 కోట్ల వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రెండో రోజు రూ.24 కోట్లు–, మూడో రోజు రూ.35 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఇక ఈ చిత్రం విడుదలైన ఆరు రోజులకే రూ.150 కోట్ల వసూళ్లను సాధించినట్లు– చిత్రబృందం ప్రకటించింది. దీంతో చాలా రోజుల తర్వాత బాలీవుడ్‌కి మంచి హిట్ వచ్చిందని అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు 'సైయారా' టీ–మ్ ఈ అనూహ్య విజయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తోంది.

# లాజిక్ లేకుండా పాత్రలు ఎంచుకోను

## పుష్ప ఫేమ్ ఫహాద్ ఫాజిల్



డిఫరెంట్ క్యారెక్టర్లు ఎంచుకుంటు–.. వరుస విజయాలతో తనదైన ముద్ర వేసుకున్న మలయాళ నటుడు ఫహాద్ ఫాజిల్. 'పుష్ప' మూవీతో తెలుగు ప్రేక్షకులో కూడా తిరుగులేని గుర్తింపు సంపాదించుకున్నారు. ఇక ఇప్పుడు వడివేలుతో కలిసి నటించిన కామెడీ థ్రిల్లర్ 'మారీశన్' చిత్రంతో ప్రేక్షకులను పలకరించనున్నారు. జూలై 25న విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఫహాద్ ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన పాత్రల ఎంపిక వెనక గల ఆలోచనల గురించి చెబుతూ.. 'ఏ పాత్ర అయినా లాజిక్ లేకుండా ఎంచుకోను. గతేడాది విడుదలైన 'వేట్టయన్' సినిమాలో నేను తొలుత ఎ÷–లాన్ చేసిన క్యారెక్టర్ కాకుండా, స్వయంగా 'ప్యాట్రిక్ అలియాస్ బ్యాటరీ' అనే పాత్రను ఎంపిక చేసుకున్న. ఆ నిర్ణయం వల్ల దర్శకుడు టి.జె. జ్ఞానవేల్ స్క్రిప్ట్‌లో కొన్ని మార్పులు చేశారు. మనకు గుర్తింపు రావాలంటే పాత్ర ఎంపికలో లాజిక్ చాలా ఇంపార్టెంట్. ఇక వ్యక్తిగతంగా చెప్పాలి అంటే నేను సోషల్ మీడియా కు పూర్తిగా దూరం.


# నటుడు రాజీవ్ కనకాలకు రాచకొండ పోలీసుల నోటీసులు



నటుడు రాజీవ్ కనకాల భూ లావాదేవీ వివాదంలో ఇరుక్కున్నారు. ఈ వ్యవహారంలో రాచకొండ పోలీసులు ఆయనకు నోటీసులు ఇచ్చారు. మరోవైపు అదే కేసులో సినీ నిర్మాత విజయ్ చౌదరిపై హయత్‌నగర్ పీఎస్‌లో కేసు నమోదైంది.

పూర్తి వివరాలలోకి వెళితే ... హైదరాబాద్ శివారులోని పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ, పసుమాముల రెవెన్యూ పరిధిలోని సర్వే నెం. 421 వెంచర్‌లో రాజీవ్ కనకాలకు ఓ ఫ్లాట్ ఉంది. ఈ ఫ్లాట్‌ను ఆయన కొన్ని నెలల క్రితం విజయ్ చౌదరికి విక్రయించారు. అధికారిక రిజిస్ట్రేషన్ కూడా జరిగినట్లు తెలుస్తోంది.అయితే, విజయ్ చౌదరి అదే ఫ్లాట్‌ను ఎల్బీనగర్‌కు చెందిన శ్రవణ్ రెడ్డి అనే వ్యక్తికి రూ. 70 లక్షలకు విక్రయించారు. కానీ, ఆ తర్వాత అసలు సమస్య మొదలైంది. ఇటీవల శ్రవణ్ రెడ్డి తన ఫ్లాట్‌ను పరిశీలించేందుకు వెళ్లినప్పుడు, సదరు ఫ్లాట్ ఎక్కడా కనిపించకపోవడం, ఆ స్థలంలో ఆనవాళ్లు లేకపోవడం గమనించారు. తనను నకిలీ స్థలంతో మోసగించారన్న అనుమానంతో విజయ్ చౌదరిని సంప్రదించారు.

అయితే, దీనిపై వివాదం నడుస్తోందని, ఏదైనా ఉంటే కూర్చొని మాట్లాడుకుందామని చెప్పి తప్పించుకున్నాడని సమాచారం. గట్టిగా అడిగితే అంతు చూస్తానని బెదిరించినట్లు శ్రవణ్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో పోలీసులు విజయ్ చౌదరిపై కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా ముందుగా స్థలాన్ని విక్రయించిన రాజీవ్ కనకాల పాత్రను పరిశీలించేందుకు ఆయనకు నోటీసులు జారీ చేశారు. ఈ ఫ్లాట్ లావాదేవీలో రాజీవ్ పాత్రపై స్పష్టత రావాల్సి ఉంది.



# టైగర్ డాన్స్ కు హృతిక్ సైతం ఫిదా!

బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్..టాలీవుడ్ స్టార్ ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో ఆయాన్ ముఖర్జీ దర్శకత్వంలో %–%వార్ 2%–% తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే టాకీ పూర్తి చేసుకుంది. ప్రస్తుతం తారక్–హృతిక్ మధ్య ఓ పాట చిత్రీకరిస్తున్నారు. ఈ పాట ఎలా ఉంటుందో? అంచనాలు ఇప్పటికే పీక్స్ కు చేరాయి. నాటు నాటు రేంజ్ లో ఇద్దరు పోటీ పడే పాటగా హైలైట్ అవుతుంది. ఈపాట కోసం ఇద్దరు కలిసి రిహార్సల్స్ చేసారు. తాజాగా ఈ పాటకు సంబంధించిన ఫీడ్ బ్యాక్ బయటకు వస్తోంది. ఈ పాటలో తారక్ డాన్స్ చూసి హృతిక్ ప్రశంసించకుండా ఉండలేకపోయాడుట. తారక్ డాన్స్ మూవ్ మెంట్స్ చూసి హృతిక్ కూడా ఫిదా అయ్యాడుట. ఆన్ సెట్స్ లో ఈ పాటను లైవ్ లో వీక్షించిన వారు ఓ అగ్ని గా పేర్కొంటున్నారు. ఇద్దరి మధ్య డాన్స్ పోరు అగ్ని వర్షం కురిసినట్లే ఉందిట. ఇద్దరు ఎంతో పోటా పోటీగా కలిసి పని చేసినట్లు చెబుతున్నారు. ఎన్టీఆర్ ఎనర్జీ , గ్రేస్ ,పవర్–ప్యాక్డ్ డ్యాన్స్ స్టెప్స్ తో వావ్ అనిపించేలా చేసాడంటున్నారు. హృతిక్ లాంటి డాన్సు దిగ్గజంతోనే ప్రశంస అంటే చిన్న విషయమా? సెట్‌లో ఎన్టీఆర్‌ను ప్రశంసిస్తూ, అతని కదలికలు అద్భుతంగా ఉన్నాయని హృతిక్ అన్నాడుట. అభిమానులకు ఈ పాట గొప్ప విజువల్ ట్రీట్ గా నిలుస్తుందంటున్నారు. ఇప్పటికే ఈ పాట చిత్రీకరణ కూడా పూర్తయింది. దాదాపు వారం రోజుల పాటు చిత్రీకరించారు. ఈ పాట కోసం యశ్ రాజ్ స్టూడియోలో ప్రత్యేకంగా కోట్లాది రూపాయలు వెచ్చించి భారీ సెట్ వేసారు. అందులోనే పాట చిత్రీకరించారు. ఇందులో తారక్ విలన్ పాత్ర పోషిస్తున్నాడు. హీరో పాత్రకు ధీటుగా ఈ రోల్ ఉంటుంది. ఇద్దరి మధ్య దెబ్బలాట హైలైట్ గా ఉంటుందని నిర్మాత నాగవంశీ రివీల్ చేసిన సంగతి తెలిసిందే. ఆ సీన్ చూసే సినిమా రైట్స్ తాను తీసుకున్నట్లు రివీల్ చేసారు. భారీ ఎత్తున సినిమా ఆగస్టులో రిలీజ్ అవుతుంది. ఆగస్టు తొలివారం నుంచే ప్రచారం పనులు మొదలవుతాయి.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613